



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 143 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 2 | జనవరి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## అమెరికాలో కూలిన మరో విమానం




### మూడు రోజుల్లో రెండోసారి

**వాషింగ్టన్ :** అమెరికాలో మొన్నటికి మొన్న ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 30 మందికి పైగా దుర్మరణం పాలయ్యారు. రాజధాని వాషింగ్టన్ డీసీలో గల రొనాల్డ్ రీగన్ అంతర్జాతీయ విమానాశ్రయం గగనతలంపై ఈ దుర్ఘటన సంభవించింది. దీనిపై మిగతా 2

## భారతీయులపై ట్రంప్ షాకుల ప్రభావం..!

### జన్మతః పౌరసత్వం నిబంధనను రద్దు



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ భారతీయులకు ఏదో విధంగా షాకులిస్తూనే ఉన్నారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వం నిబంధనను రద్దు చేసిన ట్రంప్.. దీనిపై న్యాయ పోరాటానికి సైతం సిద్ధమవుతున్నారు. అదే సమయంలో భారతీయ వలసదారుల్ని గుర్తించి మిగతా 2

## కూటములకూ కేజ్రీవాల్ సవాల్?

### ఒటయిుటంం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆప్ చావో రేవో అన్నట్లుగా పోరాడుతోంది. ఈసారి గెలిచి వరసగా నాలుగో సారి సీఎం కావాలని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భావిస్తున్నారు. ఆయన తనదైన ఎన్నికల వ్యూహాలతో దూకుడు చేస్తున్నారు. ఆప్ కి విజయమో వీర స్వర్గమో అన్నట్లుగా కేజ్రీవాల్ కాంపెయిన్ సాగుతోంది. ఇక చూస్తే బీజేపీ ఏ మాత్రం తీసి మిగతా 2




### కేంద్ర బడ్జెట్‌ల ఏపీపై వరాలు!

### బాబు సాధించారు:

### స్వాగతిస్తున్నాం : పవన్

### ధరలు తగ్గే వస్తువులు ఏంటంటే..?

### ఊరటనిచ్చింది : జేపీ

*కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారుకు ప్రధాన మద్దతు దారుగా ఉన్న టీడీపీ.. కేంద్రప్రభుత్వం నిలబడేందుకు ఆక్సిజన్ అందిస్తు న్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏపీ ప్రయోజనాలకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది. గతంలో చూసీ చూడనట్లే వదిలేసిన ఏపీ ప్రయోజనాలకు ఇప్పుడు కీలక రోల్ పోషిస్తోంది. ఈ క్రమంలో తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో ఏపీపై వరాల జల్లు కురిపించారు. మొత్తం బడ్జెట్‌లో మధ్యతరగతి, వేతన జీవులకు కూడా ఊరట లభించేలా నిర్ణయాలు ఉన్నాయి.*

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బడ్జెట్ కేటాయింపుల్లో ఏపీకి కీలకమైన, ముఖ్యంగా సీఎం చంద్రబాబు కలల ప్రాజెక్టులుగా ఉన్న పోలవరం, అమరావతికి మరోసారి ప్రాధాన్యం దక్కింది. ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తున్న, చేయిస్తున్న విషయం తలిసిందే. గత బడ్జెట్‌లో అమరావతి రాజధానికి రూ. 15000 కోట్లను ఇప్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా.. ఈ మొత్తం సమకూరుస్తోంది. ఇక, తాజా బడ్జెట్‌లో నేరుగా అమరావతి రాజధాని కోసం.. ప్రత్యేక కేటాయింపులు జరపకపోయినా.. మద్దతు ఇస్తామని పేర్కొంది. ఇక, కీలకమైన పోలవరం మిగతా 2

## నితీష్ కుమార్‌పై అభిమానమా...అపనమ్మకమా ?



**పాట్నా :** రాజకీయాల్లో ఎపుడూ రెండు ఫ్యాక్టర్లు బలంగా పనిచేస్తూ ఉంటాయి. ఎవరి మీద అయినా అభిమానం అయినా ఉండాలి లేదా అపనమ్మకం అయినా ఉండాలి. ఈ రెండింటిలో ఏదో ఒకటి ఉండి సదరు వ్యక్తులు కానీ పార్టీలు కానీ తమకు ఎంతో అవసరం అయినపుడు ఎక్కడ లేని ప్రేమలూ కురిపించేస్తారు. ఇదంతా ఎందుకు అంటే కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కి కురిపించిన వరాలను చూసి అంతా చేస్తున్న విశ్లేషణ. కేంద్రంలో మూడవసారి వరుసగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అయింది. అయితే ఈ ప్రభుత్వానికి రెండు ఊతకర్రల సాయం అవసరం పడింది. ఏపీ నుంచి టీడీపీ బీహార్ నుంచి జేడీయూ ఎంపీలే ఎన్డీయే సర్కార్ కి ఆక్సిజన్. ఇంకా జాగ్రత్తగా చెబితే ఏపీలో టీడీపీకి ఏకంగా 16 మంది ఎంపీలు ఉంటే జేడీయూకి 12 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. అంటే నాలుగు ఆకులు ఎక్కువ టీడీపీయే అని చెప్పాలి. కానీ కేంద్రం వద్ద బీహార్ సీఎం జేడీయూ అధినేత నితీష్ కుమార్ మాటే ఎందుకు చెల్లుబాటు అవుతోంది, ఆ రకమైన కలరింగ్ ఎందుకు వస్తోంది అంటే దీనికి అభిమానం అయినా నితీష్ మీద కేంద్ర పెద్దలకు ఉండాలి, లేదా అపనమ్మకం అయినా మిగతా 2

## కేజ్రీవాల్‌కు మరో షాక్ !

### బీజేపీలో చేరిన 8 మంది ఆప్ ఎమ్మెల్యేలు




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** డిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ షాక్ తగిలింది. ఆప్‌నకు చెందిన 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు శనివారం బీజేపీలో చేరిపోయారు. ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు శుక్రవారం రోజే ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ ఎమ్మెల్యేల్లో కొందరు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై అవినీతి ఆరోపణలు చేయగా.. మరికొందరు అసలైన భావజాలం నుంచి ఆప్ దారితప్పిందని విమర్శించారు. ఆప్ ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాగా, బీజేపీలో చేరిన ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ నుంచి టికెట్ లభించకపోవడం మిగతా 2

## కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాం

### బడ్జెట్‌పై పవన్ కళ్యాణ్ స్పందన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పార్లమెంటులో శనివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ స్పందించారు. సంక్షేమం సంస్కరణలు సమపాళ్ళుగా, వికసిత్ భారత్ లక్ష్యంగా ఈరోజు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మిగతా 2

## బడ్జెట్ మధ్యతరగతికి ఎంతో ఊరటనిచ్చింది

### కేంద్ర బడ్జెట్‌పై జేపీ విశ్లేషణ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో ఆర్థిక క్రమశిక్షణ కనిపించిందని లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ అభిప్రాయపడ్డారు. బడ్జెట్ ముఖ్యంగా మధ్యతరగతికి ఎంతో ఊరటనిచ్చే విధంగా ఉందని ఆయన తెలిపారు. బడ్జెట్ లో ప్రభుత్వం ఎంచుకున్న వ్యూహాన్ని ఆయన వన్ ఇండియా తెలుగు పోర్టల్‌తో ఎక్స్ క్లూజివ్ గా పంచుకున్నారు. ఆయన మిగతా 2

## జనంలోకి నాగబాబు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేనలో పవన్ కళ్యాణ్ తర్వాత ఆ స్థాయిలో జనాలకు చేరువ అయ్యే విధంగా మెగా బ్రదర్ నాగబాబు తన తొలి అడుగులు వేస్తున్నారు. ఆయన స్వతహాగా పవన్ సోదరుడు కావడం ఒక రకమైన పొలిటికల్ అడ్వాంటేజ్. పైగా ఆయన తెర వెనక జనసేన నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించిన వారుగా ఉన్నారు. ఇపుడు పార్టీ జనంతో పాటు సాదర జనాన్ని కూడా కలుసుకునే విధంగా వ్యూహాత్మకంగా ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన తొలిగా చేపడుతున్న కార్యక్రమం పేరు జనంలోకి జనసేన. ఇది మొత్తం జనసేన పార్టీకి సంబంధించినది. ఈ కార్యక్రమం ద్వారా జనసేన జనంలో ఎలా ఉంది, ఆ పార్టీని జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు. అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజల ఆలోచనలు ఎలా ఉన్నాయి అన్నది ఈ కార్యక్రమం ద్వారా ఒక అంచనా వేసుకునేందుకే ఈ ప్రోగ్రాం ని డిజైన్ చేశారని అంటున్నారు. అదే సమయంలో అధికారంలోకి వచ్చాక జనసేన పెద్దగా జనంలోకి కనెక్ట్ కావడం లేదు అన్నది ఉంది. పైగా ఇది మిగతా 2

### ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పరిష్కరించాలి




**3**

### కేంద్ర బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యమైనది



## జగన్‌కి పవన్‌కి తేడా అదే!

### కేతిరెడ్డి సంచలన కామెంట్స్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో వైసీపీ అధినేత జగన్ అలాగే జనసేన్ అధినేత పవన్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఎపుడూ కూడా కనీసం కలుసుకోలేదు. ఒకరి ముఖం ఒకరు చూసుకోలేదు. మీడియా ముఖంగానే ఈ ఇద్దరి మధ్యన రాజకీయ సమరం సాగుతూ వస్తోంది. ఇక చూస్తే జగన్ గొప్ప అని వైసీపీ నేతలు అనడం సహజం. అలాగే మా పవన్ ఈజ్ గ్రేట్ అని జనసేన నేతలు గర్వంగా చెప్పుకుంటారు. అయితే ఒక వైసీపీ సీనియర్ నేతగా, ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకుడిగా ఉన్న కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి జగన్ పవన్ ల మీద తనదైన శైలిలో రాజకీయ విశ్లేషణ చేశారు. ఆయన ఈ ఇద్దరి మిగతా 2

## తెలంగాణకు గుండు సున్నా


### బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రం ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఘాటుగా స్పందించారు. దీనిని రాజకీ య బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. వికసిత భారత్ జపం చేస్తున్న కేంద్రం.. 'దేశ సమ్మిళిత వృద్ధి'ని ఏమాత్రం పట్టించుకు న్నట్లు లేదన్నారు. నిధులను కేంద్రీకృతం చేసి.. దేశాన్ని ఎలా డెవలప్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ బడ్జెట్ తెలంగాణకు గుండుసున్నా ఇచ్చిందన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించారని ఆయన దుయ్యబట్టారు. ఇక, ఇదే కొనసాగితే.. ప్రతి రాష్ట్రంలోనూ ఏటా ఎన్నికలు జరగాల్సి ఉంటుందని వ్యంగ్యాస్త్రాలు మిగతా 2

## ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### 8 మంది మావోయిస్టులు మృతి



**ఛత్తీస్‌ఘడ్ :** ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసు కున్నాయి. 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ జిల్లా పోలీసులు అధికారికంగా ప్రకటించారు. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఉదయం నుంచి ఎదురుకాల్పులు జరుగు తున్నాయి. ఇంకా కాల్పులు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిసింది. గంగలూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం బలగాలు గాలిస్తున్నాయి. ఈ ఎన్ కౌంటర్‌కు మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## జరక్షణ కవచానికి తూట్లు

గిరిజన చట్టాలు సక్రమంగా అమలు జరగకపోవడం వల్ల ఇప్పటికే ఏజెన్సీలో గిరిజనేతరుల ఆక్రమణల జోరు ఎక్కువైంది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతంలోని గణనీయమైన భాగం 5వ షెడ్యూలు కిందకు వస్తుంది. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌ను ఉల్లంఘించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదు. ప్రఖ్యాత సమతా కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం ఏనాడో ఈ విషయం తేల్చి చెప్పింది. ఇప్పటికే టూరిజం అభివృద్ధి పేరుతో షెడ్యూల్డ్ ప్రాంతంలో పలు ఉల్లంఘనలు జరుగుతున్నాయి. బినామీ పేర్లతో గిరిజన భూముల్లో హెూటళ్లు, రిసార్టులు పెట్టి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. ఇప్పుడు 1/70ని సవరిస్తే గిరిజనులకు ఉన్న భూమి దక్కకుండా పోవడం ఖాయం. అడవుల్లో లభించే సహజ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎప్పటి నుండో పలు పథకాలు వేస్తోంది. అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించింది. అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు మోడీ సర్కారు ప్రయత్నాలకు వంత పాడడమే! భూ బదలాయింపు నియంత్రణ (ఎల్‌టిఆర్) చట్టం 1960 దశకంలో పెద్దఎత్తున సాగిన ఆదివాసీ పోరాటాల ద్వారా సంపాదించుకున్నదే తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో వచ్చింది కాదు. ఈ చట్టం మూలంగానే గిరిజనులకు ఎంతోకొంత భూమిపై అధికారం వచ్చింది. అలాగే యుపిఎ-1 ప్రభుత్వంపై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి అటవీ హక్కుల చట్టాన్ని తీసుకువచ్చాయి. అటవీ భూమిపై గిరిజనులకు హక్కులను ఈ చట్టం మరింత బలోపేతం చేయగా మోడీ ప్రభుత్వం దానినీ నిర్వీర్యపరచి గిరిజనుల నుండి భూములను బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తోంది. పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాలను ఏజెన్సీ ప్రాంతంలో అదానీ కంపెనీల పరం చేయడాన్ని ఆదివాసీలు ప్రతిఘటిస్తున్నారు. ఇప్పటికే గిరిజన సలహా మండలి, పెసా చట్టం, జిఓ నెంబరు మూడు వగైరా రక్షణలన్నీ ఒక్కొక్కటీ ఎగిరిపోతున్నాయి. ఆదివాసీల ప్రయోజనాలను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సేవలో మునిగి తేలుతున్నాయి.. స్పీకర్ అన్నట్టు హెూటళ్లు, లాడ్జీలు, రిసార్టులు కడితే ఏజెన్సీ అభివృద్ధి చెందదు. గిరిజనుల అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తే వారు ఆర్థికంగా అభివృద్ధి అయ్యేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికీ డోలీ మోతలు తప్పని ఆ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు సమకూరిస్తే అభివృద్ధి చెందుతుంది. వాటన్నిటికీ ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలే తప్ప, గిరిజన ప్రాంత భూముల్లోకి అభివృద్ధి పేరిట కార్పొరేట్ శక్తులకు, వ్యాపారవేత్తలకు అవకాశం ఇవ్వరాదు. గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న ఎల్‌టిఆర్ చట్టానికి సవరణలు చేస్తే ఆదివాసీ సహజ వనరులను, ఖనిజాలను, అడవులను సంపన్నులు స్వాధీనం చేసుకుని వ్యాపారం సాగిస్తారు. ఆదివాసీ జీవనోపాధి, సంస్కృతి ధ్వంసమవుతాయి. బాక్సైట్ తవ్వకాలకు అడ్డుగా ఉందని 1/70 చట్టానికి సవరణలు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసి౫%ఇక్కడి గిరిజన సలహా మండలిలో తీర్మానం చేయించింది. రాష్ట్ర శాసనసభకు చట్ట సవరణ అధికారం లేనందున ఆనాటి రాష్ట్రపతి ఆమోదం సంపాదించడానికి సకల యత్నాలూ చేసింది. అయితే వివిధ ఆదివాసీ సంఘాలు, సిపిఎం ఇతర వామపక్షాలు సాగించిన బలమైన బాక్సైట్ వ్యతిరేక ఉద్యమంతో అవి సాగలేదు. ఇప్పుడు మరలా టిడిపి కూటమి ప్రభుత్వం విజన్ 2047 వంటి విధానాలతో అలాంటి



ప్రయత్నాలు మొదలు పెట్టిందని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా చట్ట సవరణ మూలంగా తీవ్రంగా నష్టపోయే ఆదివాసీ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీలు 1/70ని సవరిస్తే మరింత వెనుకబడిపోతారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఇలాంటి ఆలోచనలు విరమించుకొని గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## అమెరికాలో కూలిన మరో విమానం

ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సమగ్ర విచారణకు ఆదేశించారు. 64 మంది ప్రయాణికులతో కూడిన ఫ్లైట్.. అమెరికా సైన్యానికి చెందిన బ్లాక్ హాక్ హెలికాప్టర్‌ను గాల్లోనే ఢీ కొట్టింది. రొనాల్డ్ రీగన్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ ఘటన సంభవించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి స్పష్టమైన సంకేతాలు అందడంతో ల్యాండ్ అవుతోన్న హెలికాప్టర్‌ను ఢీ కొట్టిందీ పాసింజర్ ఫ్లైట్. ఢీ కొట్టిన వెంటనే రెండూ గాల్లోనే ముక్కలయ్యాయి. పెద్ద శబ్దం చేస్తూ పేలిపోయాయి. నిప్పులు చిమ్ముతూ కుప్పకూలిపోయాయి. విమానం, హెలికాప్టర్ శకలాలు ఎక్కడికక్కడ ఎగిరిపడ్డాయి. పోటోమాక్ రివర్‌లో చెల్లాచెదురుగా పడ్డాయి. సమాచారం అందిన వెంటనే రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. ఈ దిగ్భ్రాంతికర ఘటన నుంచి తేరుకోక ముందే మరో విమాన ప్రమాదం చోటు చేసుకుందక్కడ. ఫిలడెల్ఫియాలో ఓ జెట్ ఫ్లైట్ కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుమంది దుర్మరణం పాలైనట్లు ప్రాథమికంగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

## భారతీయులపై ట్రంప్ షాకుల ప్రభావం..!

వారిని వెనక్కి పంపేందుకు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు తాజాగా మరో కీలక నిర్ణయం దిశగా అడుగులేస్తున్నారు. ఇది అమల్లోకి వస్తే భారతీయులకు అమెరికాలో మరిన్ని కష్టాలు తప్పకపోవచ్చు. అమెరికాకు అక్రమ వలసల్ని నిరోధించడం, ఇప్పటికే పాగా వేసిన వారిని తరిమేసేందుకు ఉన్న అన్ని అవకాశాల్ని పరిశీలిస్తున్న ట్రంప్ సర్కార్ అందుకు అనుకూలంగా దొరికే ఏ చిన్న అవకాశం వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా గత బైడెన్ సర్కార్ ఇచ్చిన ఓ వెసులుబాటును రద్దు చేసేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. గతంలో హెచ్ 1 వీసాదారుల జీవిత భాగస్వాములు, గ్రీన్ కార్డ్ దరఖాస్తు దారులకు వర్క్ పర్మిట్ల 540 రోజులకు పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ సర్కార్ వెనక్కి తీసుకోబోతోంది. గతంలో ఇలా హెచ్ 1 వీసాదారుల జీవిత భాగస్వాములకు, గ్రీన్ కార్డు దరఖాస్తు దారులకు 180 రోజులుగా ఉన్న వర్క్ పర్మిట్ పొడిగింపు గడువును అప్పట్లో అధ్యక్షుడు బైడెన్ 540 రోజులకు పెంచారు. ఇప్పుడు ట్రంప్ మళ్లీ దాన్ని 180 రోజులకు కుదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు, జాన్ కెన్నెడీ, రిక్ స్కాట్, వర్క్ పర్మిట్‌ల ఆటోమేటిక్ పునరుద్ధరణను 180 రోజుల నుండి 540 రోజులకు పొడిగించే బిడెన్ హయాం నాటి రూల్ ను రద్దు చేసేలా ఓ తీర్మానాన్ని కాంగ్రెస్ లో ప్రవేశపెట్టారు.

## కూటములకూ కేజ్రీవాల్ సవాల్?

పోవడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి అన్నింటికీ సిద్ధం చేసుకుని మరీ ఢిల్లీలో యుద్ధం చేస్తోంది. బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు అంతా కూడా మోహరిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం ప్రత్యేక దృష్టి పెట్టారు. అదే విధంగా మిత్ర పక్షాల నేతలను రంగంలోకి దించుతున్నారు. నిజానికి చూస్తే ఆప్ ఓటమి చెందాలి. కానీ బలంగా గ్రౌండ్ లెవెల్ లో ఇప్పటికీ ఆ పార్టీ ఉందని పోలింగ్ కి దగ్గర పడే కొద్దీ విజయావకాశాలు పెరుగుతున్నాయని అంటున్నారు. దానికి కారణం ఆప్ గెలిస్తే ముఖ్యమంత్రి ఎవరు అన్నది అందరికీ తెలుసు. అదే బీజేపీ గెలిస్తే సీఎం ఎవరు అవుతారో కూడా తెలియదు. కాషాయం పార్టీకి ఇది పెద్ద మైనస్ గా మారుతోంది. అంతే కాదు ఢిల్లీలో ఉన్న ఉన్నత వర్గాలు మధ్యతరగతి వర్గాలు ఇపుడు ఆప్ దిశగా పోలరైజ్ అవుతున్నారు అన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఆప్ తన పాలనలో తప్పులు చేసి ఉండవచ్చు కానీ మొదటగా పాలన అందించింది అన్నది ఆ వర్గాల భావనగా ఉంది. పైగా ఢిల్లీ ఓటర్లు ప్రతీ సారీ విలక్షణమైన తీర్పుని ఇస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీని గెలిపిస్తున్నారు ఏడు ఎంపీ సీట్లు ఉంటే అన్నీ కమలానికి ఇస్తున్నారు. అదే అసెంబ్లీ ఎన్నికలకు వస్తే మాత్రం ఆప్ కే పట్టం కడుతున్నారు. ఈసారి కూడా అదే ఆ ఆనవాయితీని కొనసాగిస్తారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాంగ్రెస్ పోటీ వల్ల ఆప్ కి నష్టం అని మీడియాలో వినిపించిన ఓటర్ల వివేచన ముందు కాంగ్రెస్ వీగిపోతోంది అని అంటున్నారు. దాంతో పోటీ ఆప్ బీజేపీల మధ్య ముఖాముఖీగా మారుతోంది అని అంటున్నారు. ఈ పరిస్థితి కూడా ఆప్ కి అతి పెద్ద అడ్వాంటేజ్ గా మారుతోంది. ఏబీ వెంకటేశ్వరరావుపై కూటమి కరుణ అదే విధంగా ఇండియా కూటమి మిత్రులు అయిన సమాజ్ వాదీ పార్టీ ఎస్పీపీ, తృణమూల్ కాంగ్రెస్ వంటివి ఆప్ కి మద్దతుగా నిలబడడంతో పెద్ద ఎత్తున బడుగు వర్గాలు ఇతర అణగారిన వర్గాల మద్దతు ఆప్ కి దక్కుతోంది. ఇక ఎన్నికలు మరి కొద్ది రోజులకు వచ్చేశాయంనగా వస్తున్న సర్వేలు సైతం ఆప్ కి ఈసారి సీట్లు తగ్గినా అధికారం మాత్రం దక్కుతుందని తేల్చేస్తున్నాయి.

## బడ్జెట్ - 2025

ప్రాజెక్టుకు, విశాఖ స్టీల్ ప్లాంటుపై కేంద్రం వరాల జల్లు కురిపించింది. పోలవరం ప్రాజెక్టుకు కొత్తగా 5396 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయిస్తున్నట్టు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అదేవిధంగా ఈ ప్రాజెక్టుకు గ్రాంటు రూపంలో బకాయి ఉన్న 12157 కోట్లరూపాయలను కూడా ఈ ఏడాది బడ్జెట్‌లో చూపించడం గమనార్హం. దీంతో మొత్తంగా పోల వరం ప్రాజెక్టుకు సుమారు 18 వేల కోట్ల రూపాయల పైచిలుకు మొత్తం అందనుంది. ఏబీ వెంకటేశ్వరరావుపై కూటమి కరుణ ఇక, మరో కీలక ప్రాజెక్టు.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ. దీనిని నిలబెట్టాలంటూ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొన్నాళ్లుగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ఈ క్రమంలో కొన్నాళ్ల కిందటే 11440 కోట్ల రూపాయలను ఇచ్చిన కేంద్రం తాజా బడ్జెట్‌లో 3295 కోట్ల రూపాయలను ప్రకటించింది. అలాగే, విశాఖపట్నంలోని పోర్టు అభివృద్ధికి 730 కోట్ల రూపాయలను ప్రకటించింది. ఆయా కేటాయింపులతో ఈ ప్రాజెక్టుల వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

**ధరలు తగ్గే వస్తువులు ఏంటంటే..? :** కేంద్ర ఆర్థిక బడ్జెట్ పలు రంగాలను ప్రభావితం చేయనుంది. ముఖ్యంగా బడ్జెట్ కేటాయింపుల వల్ల కొన్ని రంగాలకు ప్రోత్సహం దక్కుతుంది. మరికొన్ని రంగాలు అదనపు పన్నులు చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల బడ్జెట్ అనంతరం కొన్ని రకాల వస్తువులు ధరలు పెరుగుతాయి. అదే సమయంలో కొన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. ఈ సారి బడ్జెట్ వల్ల ఎక్కవ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉన్నాయి. అదేవిధంగా కొన్నిరకాల వస్తువల ధరలు పెరగనున్నాయి. ఈ బడ్జెట్లో ఆరోగ్య రంగంపై ప్రత్యేక ఫోకస్ చేశారు. దీనివల్ల కొన్ని రకాల మందుల ధరలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా ప్రాణాలను కాపాడే 36 రకాల మందులను బేసిక్ కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయించారు. దీనివల్ల వీటి ధరలు భారీగా తగ్గనున్నాయి. క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన 3 ఔషధాలకు కూడా కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయింపు లభించింది. దీనివల్ల క్యాన్సర్ చికిత్సకు ఖర్చు అయ్యే డబ్బు ఆదా అవుతుంది. అదేవిధంగా మొబైల్ ఫోన్లలో ఉపయోగించే కాంపోనెంట్లపై పన్ను మినహాయింపు ఇచ్చారు. దీనివల్ల స్మార్ట ఫోన్ల ధరలు తగ్గే అవకాశం ఉంది. ఓపెన్ సేల్స్ పై బేసిక్ కస్టమ్ డ్యూటీని 5 శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం వల్ల టీవీలు ధరలు తగ్గనున్నాయి. మరోవైపు ఎలక్ట్రానిక్ వాహన రంగానికి ఊతమిచ్చేలా బడ్జెట్ రూపొందించారు. ఎలక్ట్రానిక్ వాహనాల (ఈవీ)ల్లో వాడే బ్యాటరీ తయారీకి 35 అడిషనల్ క్యాపిటల్ గూడ్స్, మొబైల్ ఫోన్ బ్యాటరీ తయారీకి 28 అడిషనల్ క్యాపిటల్ గూడ్స్ ను ప్రతిపాదించారు. వీటిలో లిథియం-అయాన్ బ్యాటరీలను తయారు చేసే దేశీయ ఉత్పత్తిదారులకు స్థానం కల్పించనున్నారు. దీనివల్ల దేశంలో మొబైల్ బ్యాటరీల తయారీ ఖర్చు తగ్గుతుంది. ఇది నేరుగా వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చనుంది. ఇక ఆర్థిక సర్వేలో స్మార్ట్ ఫోన్ దిగుమతులపై ఆధారపడటాన్ని చాలా వరకు తగ్గించామని వెల్లడైంది. ఇప్పుడు 99 శాతం స్మార్ట్ ఫోన్స్ దేశంలనే తయారవుతున్నాయి. వీటికి భారీ ప్రోత్సహకాలు ఇవ్వడంతో ఇకపై దేశీయంగా తయారయ్యే సెల్ ఫోన్ ధరలు భారీగా తగ్గుతాయి. అదేవిధంగా నౌకల తయారీకి అవసరమైన ముడి సరుకుల మీదా కస్టమ్స్ డ్యూటీని 10 ఏళ్ల పాటు మినహాయింపు ఇచ్చారు. సముద్ర ఉత్పత్తుల మీద బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 35 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. తోలుతోపాటు తోలు ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గనున్నాయి. దీంతో చెప్పులు, బెల్టులు, లెదర్ బ్యాగుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ఏబీ వెంకటేశ్వరరావుపై కూటమి కరుణ మన దేశంలో తయారయ్యే దుస్తుల ధరలు తగ్గనున్నాయి. వస్త్ర పరిశ్రమకు బడ్జెట్ అండగా నిలవడంతో దేశంలో అన్ని వస్త్రాల ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా క్యారియర్ గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్చులతోపాటు 12 రకాల కీలకమైన ఖనిజాల రేట్లు తగ్గనున్నాయి. ఇక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే మీద ట్యాక్స్ ను 10 శాతం నుంచి 20 శాతానికి పెంచారు. దీంతో కొన్ని రకాల టీవీల ధరలు పెరిగే అవకాశం ఉంది. దేశీయంగా టెక్స్ టైల్ ఉత్పత్తులను ఎంకరేజ్ చేసేందుకు అల్లికల దుస్తుల మీద కస్టమ్స్ పన్ను 10 నుంచి 20 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే కొవ్వొత్తుల ధరలు పెరగనున్నాయి. ఇంపోర్టెడ్ చెప్పులు, పీవీసీ వస్తువులు ధరలు పెరుగుతాయి. స్మార్ట్ మీటర్లు, సోలార్ బ్యాటరీల ధరలు కూడా పెరగనున్నాయి.

## అభిమానమా...అపనమ్మకమా ?

ఉండాలి. అందుకే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రానికి ఎంతో చేయబోతున్నమని బడ్జెట్ లో చెప్పడమే కాదు పదే పదే కేంద్ర మంత్రి నోట కూడా బీహార్ పేరు వినిపించింది. ఇక నితీష్ మీద అభిమానమా అంటే అది రాజకీయ అవసరం అయిన అభిమానం అయి ఉండాలి. నితీష్ వేరే పార్టీకి చెందిన వారు ఎన్డీయేకు ఆయన మిత్రుడుగా ప్రత్యర్థిగా కూడా ఉన్నారు. ఆయన చాలా సులువుగా జాతీయ శిబిరాలను మార్చేస్తారు అని పేరు ఉంది. అంతవరకూ ఎందుకు 2020లో ఆయన బీహార్ సీఎం అయిన తరువాత మూడు సార్లు ప్రమాణం చేసారు. ఏబీ వెంకటేశ్వరరావుపై కూటమి కరుణ ఎన్డీయేతో కలసి ఎన్నికల్లో గెలిచిన తరువాత ఒకసారి ఆ మధ్యలో ఇండియా కూటమితో చేరి మరో సారి, మళ్ళీ అటునుంచి ఇటుగా ఎన్డీయేలోకి వచ్చి ప్రమాణం చేశారు. ఈ విధంగా కేవలం అయిదేళ్ళ కాలంలో మూడు సార్లు సీఎం గా ప్రమాణం చేయడం అలాగే మూడు సార్లు పదవికి రాజీనామా చేయడం ఇవన్నీ నితీష్ కుమార్ కి మాత్రమే చెల్లిన రాజకీయాలు. ఇక ఆయన మీద ఇండియా కూటమి కన్ను ఉంది. నితీష్ ట్రాక్ రికార్డు చూసిన బీజేపీకి అప నమ్మకమూ అంతే స్థాయిలో ఉంది. దాంతో ఆయనను తమ వెంట ఉంచుకుని ఈ ఏడాది అక్టోబర్ లో జరిగే బీహార్ ఎన్నికల్లో మళ్ళీ గెలవాలన్నది బీజేపీ ప్లాన్. అందుకే స్వామి కార్యక్రం స్వకార్యం అన్నట్లుగా బీహార్ కి దండీగా నిధులను ఇచ్చింది ప్రాజెక్టులు ప్రకటించింది అని విశ్లేషిస్తున్నారు.

## కేజ్రీవాల్‌కు మరో షాక్ !

గమనార్హం. బీజేపీలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేల జాబితాలో వందనా గౌర్ (పాలం), రోహిత్ మెహ్రౌలియా (త్రిలోక్ పురి), గిరీశ్ సోని (మాదీపూర్), మదన్ లాల్ (కస్తూర్బా నగర్), రాజేశ్ రిషి (ఉత్తమ్ నగర్), బి.ఎస్.జూన్ (బిజ్వాసన్), నరేశ్ యాదవ్ (మెహ్రౌలీ), పవన్ శర్మ (ఆదర్శ్ నగర్) ఉన్నారు. బీజేపీలో చేరిన వెంటనే వీరంతా తమ రాజీనామా లేఖలను అసెంబ్లీ స్పీకర్‌కు పంపారు. తమ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్లు ఆ లేఖల్లో పేర్కొన్నారు. బీజేపీలో చేరిన వారిలో ఆప్ మాజీ ఎమ్మెల్యే విజేందర్ గార్గ్ సహా పలువురు నేతలు కూడా ఉన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఢిల్లీ బీజేపీ ఇంఛార్జ్ బైజయంత్ పాండా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా సమక్షంలో వీరంతా బీజేపీ కండువాలను కప్పుకున్నారు. ఆప్ నేతలకు బీజేపీలోకి బైజయంత్ పాండా స్వాగతం పలికారు. ఢిల్లీ రాజకీయాల్లో ఇది చారిత్రక దినం.. వాళ్లంతా 'ఆప్‌ద' నుంచి బయటపడ్డారని కేజ్రీవాల్‌పై సెటైర్లు వేశారు.

## భారీ ఎన్‌కౌంటర్

సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. జనవరి 16న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సలైట్లు మృతి చెందారు. ఒక సీనియర్ పోలీసు అధికారి ఈ సమాచారం ఇచ్చారు. దక్షిణ బీజాపూర్ అడవుల్లో ఉదయం 9 గంటల ప్రాంతంలో భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉన్నప్పుడు కాల్పులు ప్రారంభమయ్యాయని, సాయంత్రం వరకు కాల్పులు కొనసాగాయని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్‌లో మూడు జిల్లాల నుండి రాష్ట్ర పోలీసుల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, ఐదు బెటాలియన్ల కోబ్రా సిబ్బంది, సీఆర్పీఎఫ్ కు చెందిన 229వ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. టీమిండియాపై ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఫైర్ జనవరి 12న బీజాపూర్ జిల్లాలోని మద్దేడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. గత ఏడాది రాష్ట్రంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 219 మంది నక్సలైట్లను హతమార్చాయి. అంతకుముందు, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో నక్సల్ వ్యతిరేక గస్తీలో సైనికులతో పాటు వెళుతున్న సీఆర్పీఎఫ్ కుక్క ఐఈడీ పేలుడులో తీవ్రంగా గాయపడింది.

## జనంలోకి నాగబాబు ?

మంచి అవకాశంగా పార్టీని నిర్మించుకోవాల్సి ఉంది. దాంతో నాగబాబు ఈ విధంగా చేస్తున్నారని జనంలోకి జనసేనను మరింతగా అనుసంధానం చేయడం ద్వారా పార్టీని పటిష్టం చేసేందుకు చూస్తున్నారు అని అంటున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికరంలో ఉంది. టీడీపీ జనసేన బీజేపీ కలసి సర్కార్ ని స్థాపించాయి. ఎనిమిది నెలల పాలనలో అనేక నిర్ణయాలు తీసుకున్నాయి. దాంతో వాటి మీద జనాలు ఏమనుకుంటున్నారు అనేది తెలుసుకోవడం కూడా ఈ కార్యక్రమం ఉద్దేశ్యం గా కనిపిస్తోంది అని అంటున్నారు. అలాగే ప్రజల ఆకాంక్షలు ఏ స్థాయిలో కూటమి ప్రభుత్వం మీద ఉన్నాయో వారు ఇచ్చిన 164 సీట్ల ద్వారానే తెలుస్తోంది అని అంటున్నారు. ఏబీ వెంకటేశ్వరరావుపై కూటమి కరుణ ఈ క్రమంలో ప్రజల ఆకాంక్షలను కూడా తెలుసుకునే ప్రయత్నమే జనంలోకి జనసేన అన్నది కూడా అంటున్నారు. ఇక చూస్తే నాగబాబు తొందరలోనే ఏపీ కేబినెట్ లో మంత్రిగా చేరబోతున్నారు. ఆయన పవన్ సోదరుడు అన్న ట్యాగ్ తో చేరుతున్నారు అన్న విమర్శలు అక్కడక్కడ ఉన్నాయి. అయితే జనంలోకి వెళ్ళడం ద్వారా తాను జన నాయకుడిని అని చెప్పుకోవడం కూడా అవసరం అన్నది భావించే ఈ విధంగా చేస్తున్నారు అని అంటున్నారు. ప్రజామోదం ముందుగా తీసుకునే ఆ మీదట అమాత్య కిరీటం అలంకరించాలన్నది కూడా దీని వెనక ఉంది అని అంటున్నారు. అంటే జనంలోకి ముందుగా వచ్చి వారి నాయకుడిగా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతూ ఆ విధంగా మంత్రి అయితే ఆ లెక్క వేరేగా ఉంటుందని భావించే జనసేన ఈ విధంగా నాగబాబుని పంపిస్తోంది అని అంటున్నారు. ఇక్కడ మరో కీలక విషయం ఏంటి అంటే జనంలోకి జనసేన కార్యక్రమం కోసం పుంగనూరు నియోజకవర్గాన్ని ఎంచుకోవడం. ఈ సీటు వైసీపీకి పెట్టని కోట. ఒక విధంగా చెప్పాలీ అంటే కంచుకోట. ఇక్కడ నుంచి అనేకసార్లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గెలిచారు. 2024లో కూటమి ప్రభజనం ఎంతగా ఉన్నా పెద్దిరెడ్డి గెలిచారు అంటేనే ఆలోచించాలని అంటున్నారు. దాంతో ఈ నియోజకవర్గం నుంచి జనసేన తమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అంటే కచ్చితంగా వైసీపీని దాని కంచుకోటను టార్గెట్ చేసినట్లే అని అంటున్నారు. అంటే వైసీపీ నియోజకవర్గాలు వైసీపీకి పట్టున్న ప్రాంతాలలో జనసేన బలం పెంచుకోవడమే ఈ కార్యక్రమం అజెండాగా ఉందా అన్న చర్చ కూడా సాగుతోంది.

## స్వాగతిస్తున్నాం

తరఫున ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నన్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ, రైతాంగ, పారిశ్రామిక, సైన్స్, టెక్నాలజీ, ఔషధ, విమానయాన, మౌలిక రంగాల్లో సమూల మార్పులు చేస్తూ పేదరికం తగ్గించే దిశగా, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే దిశగా, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా బడ్జెట్ రూపొందించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పవన్ కళ్యాణ్. ముందుగా ఆదాయ పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం మధ్యతరగతి ఉద్యోగులకు భారీ ఊరటగా నిలిచింది. ఒకేసారి 5 లక్షల పన్ను మినహాయింపు చేస్తూ 7 లక్షల నుంచి 12 లక్షలకు పెంచడం సాహసోపేతమైన నిర్ణయమని పవన్ కళ్యాణ్ కొనియాడారు. ఏపీ సమగ్రాభివృద్ధికి సహకారం అందించేలా కేంద్ర బడ్జెట్ ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల కాలంలో రాష్ట్రంలో రూ.3 లక్షల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించిన ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఈరోజు పార్లమెంట్ లో ప్రకటించిన 2025-2026 వార్షిక బడ్జెట్‌లో మరిన్ని కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. 5 కోట్ల ప్రజల ఆశలకు ప్రతిరూపంగా నిర్మాణం జరుగుతున్న ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లను కేటాయిస్తూ, భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని చెప్పడం రాజధాని నిర్మాణం సజావుగా, వేగవంతంగా సాగేందుకు ఉపయోగపడనుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు వ్యయ సవరణకు ఆమోదం తెలుపడమే కాకుండా రూ.5,936 కోట్లను కేటాయించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని 41.15 మీటర్లు ఇచ్చేందుకు అనుమతి ఇవ్వడం, బ్యాలెన్స్ గ్రాంట్ రూ. 12,157 కోట్లుగా ప్రకటించడం, పోలవరం అథారిటీకి అదనంగా మరో రూ.54 కోట్లు కేటాయించి, పోలవరం నిర్మాణం వేగవంతం అయ్యేందుకు సహకరించారని పవన్ కళ్యాణ్ వివరించారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని 2028 వరకు పొడిగించడం ద్వారా ప్రతీ ఇంటికి మంచినీటి కనెక్షన్ అందించాలనే ఆశయాన్ని సాధించేందుకు తోడ్పడనుంది. కేంద్ర బడ్జెట్ లో రక్షణ శాఖ తరవాత అత్యధికంగా 2.66 లక్షల కోట్ల నిధులను గ్రామీణాభివృద్ధికి కేటాయించడం ద్వారా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు సాధించే ఆస్కారం లభించిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 3295 కోట్లను కేటాయించడం ద్వారా స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది.

## ఎంతో ఊరటనిచ్చింది

ఏమన్నారో ఓసారి చూద్దాం.. కచ్చితంగా ఈ బడ్జెట్ కు టాప్ మార్కులు వస్తాయని జేపీ తెలిపారు. గత మూడు నాలుగేళ్లుగా మోడీ సర్కార్ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తోందని, ఈ బడ్జెట్ లోనూ అదే కనిపించిందన్నారు. 9.5 శాతానికి వెళ్లిన ద్రవ్యలోటును ఇప్పుడు కేంద్రం 4.48 శాతానికి తీసుకువచ్చారన్నారు. అలాగే వచ్చే ఏడాది కల్లా 4.4 శాతానికి ద్రవ్యోల్బణం తగ్గిస్తామని ప్రతిపాదించారన్నారు. అలాగే ప్రజలపై పన్నుల భారం పెంచకుండా తగ్గించడం కూడా బడ్దెట్ లో మరో హైలెట్ అన్నారు. నూటికి 98 శాతం మందిపై ఆదాయపు పన్ను ప్రభావం లేకపోవడం గొప్ప విషయం అన్నారు. %జుఇజూవతీం జఱవఽం టతీశీఎ జుఇజూశ్రీశీతీవ వీశీతీవ=ూశ్రీంశీ =ఖుం% బాలకృష్ణతో సినిమాలు చేయకు..హీరోయిన్‌కు భర్త కండిషన్..? రాష్ట్రాలకు లక్షా 50 వేల కోట్లు 50 ఏళ్లకు వడ్డీ లేని రుణాలు ఇస్తామనడాన్ని కూడా జేపీ స్వాగతించారు. చాలా ముందుచూపుతో, ఆర్థిక క్రమశిక్షణతో తీసుకున్న నిర్ణయంగా దీన్ని అభివర్ణించారు. బడ్జెట్లో అంకెల గారడీ కూడా లేదన్నారు. రాష్ట్రాలకు ఇచ్చే నిధుల వాటాను కూడా కొనసాగించారని తెలిపారు. జాతీయ స్థాయిలో సొంత ఆదాయం 48 లక్షల 37 వేల కోట్లు ఉండగా ఇందులో 53 శాతం రాష్ట్రాలకు ఇస్తున్నారన్నారు. వ్యవసాయం, చిన్న పరిశ్రమల గురించి ఆలోచించారని, పట్టణాల్లో మౌలిక సదుపాయాల పెంపు, వ్యవసాయ అనుబంధ రంగాల ఆదాయం పెంపు వంటివి మంచి నిర్ణయాలు అన్నారు. 25 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రాలకు కేంద్రం బడ్దెట్ లో కేటాయించిందని, బీహార్ లో ఎన్నికల నేపథ్యంలో ఎక్కువ నిధులు ఇచ్చి ఉండొచ్చన్నారు. ఏపీకి ప్రత్యేకంగా ఏమీ రాకపోయినా మిగతా వారితో పోలిస్తే సమానంగానే వచ్చిందన్నారు.

## జగన్‌కి పవన్‌కి తేడా అదే!

మధ్యన పోలికలు తేడాలు గురించి తమ కోణంలో మీడియా ముందు చెబుతూ సంచలన వ్యాఖ్యలే చేశారు. నో డౌట్ ఏపీలో చూస్తే ఇద్దరే ఇద్దరు క్రౌడ్ పుల్లర్స్ అని ఆయన చెప్పారు. ఆ ఇద్దరూ జగన్ అండ్ పవన్ కళ్యాణ్ అని అన్నారు. అయితే జగన్ కి వచ్చే జనమంతా ఆయన రాజకీయాల్లో చేసిన దానికి ఆయన నాయకత్వాన్ని చూసి వస్తారని, పవన్ కోసం వచ్చిన జనాలు ఆయన సినిమాలు చూసి అలా ఆయనను ఆదరించి వస్తారని తేడా చెప్పారు. అయితే పది నిమిషాల్లో పది వేల మంది జనాలకు పోగు చేసే సత్తా మాత్రం ఇద్దరికే ఉందని అన్నారు. ఇక చూస్తే జగన్ కి ఒక రాజకీయ సిద్ధాంతం ఉందని అలాగే చంద్రబాబు పార్టీ ఫిలాసఫీ వేరు అని కానీ పవన్ పొలిటికల్ ఫిలాసఫీ ఏమిటి అని కేతిరెడ్డి ప్రశ్నించారు. పవన్ 21 సీట్లు గెలిచి ఉండవచ్చు, అలాగే ముఖ్యమంత్రి రేసులో పోటీ పడవచ్చు కానీ సరైన రాజకీయ విధానం లేకపోవడం ఒక లోపంగా చెప్పారు. ఇదిలా ఉంటే సినిమాల్లో మంచి చేసిన వారిని హీరోలుగా కీర్తిస్తారు కానీ అక్కడ వారు పోషించేది క్యారెక్టర్ మాత్రమే అని నిజ జీవితంలో ఎవరు సమాజానికి మంచి చేసారో జనాలు ఆలోచించుకోవాలని కేతిరెడ్డి సూచించారు. ఉత్తరాదిన జనాలకు ఆ తేడా తెలుసు అని వారు దక్షిణాదిన ఉన్నంతగా సినీ అభిమానాన్ని కలిగి ఉండరని అన్నారు. దక్షిణాదిన అయితే దేవుడి కంటే తమ సొంత అమ్మా నాన్నల కంటే కూడా ఎక్కువ ఆరాధిస్తారని ఆయన అంటూ ఇది ఎంతవరకూ మంచిదో జనాలే ఆలోచించుకోవాలని అన్నారు. ఏబీ వెంకటేశ్వరరావుపై కూటమి కరుణ ఇంట్లో తినేందుకు తిండి ఉండదు కానీ తమ అభిమాన నటుడి కోసం ఉన్న డబ్బులు కూడా ఇచ్చేసే పిచ్చి ప్రేమతో జనాలు ఉన్నారని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాలను కల్పించి విద్యా రంగంలో ఎన్నో మార్పులు తెచ్చిన జగన్ ని ఓడించారని మంచి మద్యం ఇస్తామంటే కూటమిని గెలిపించారని ఆయన అంటూ మనం ఎటు పోతున్నామో తెలియడం లేదని అన్నారు. ఏపీలో ఈ రోజున ఫీజులు కట్టలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన విమర్శిస్తూ జగన్ హయాంలో ఫీజు రీయింబర్స్ మెంట్ సక్రమంగా సాగిందని చెప్పారు గతంలో మంచి పనులు చేసిన వారి మీద జనాలు విశ్వాసం ఉంచేవారని ఇపుడు మంచి చేసినా హామీలు అన్నీ తీర్చినా కూడా వైసీపీని ఓడించారు అంటే ఏమి చేయాలో ఏమి అనాలో ఎవరిని ఎలా చూడాలో కూడా అర్థం కావడం లేదని అన్నారు ఇక సినిమాలు వేరు రాజకీయాలు వేరు అన్నది జనాలు గ్రహించకపోవడం బాధాకరం అన్నారు. కమలహాసన్ కంటే గొప్ప నటులు ఎవరూ లేరని ఆయన ఓటమి పాలు అయ్యారని, అలాగే చిరంజీవి రెండు చోట్ల పోటీ చేస్తే ఒక చోట ఓడించారని, ఇక హిందూపురం దాటి వెళ్ళి గుడివాడలో పోటీ చేస్తే బాలక్రిష్ణ కూడా మూడు సార్లు గెలిచేవారు కాదని కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తమ జీవితాల గురించి ఆలోచన చేయాలి తప్పించి సినీ అభిమానంతో కాదని ఆయన అన్నారు. విజయసాయిరెడ్డి జగన్ పదవులు ఇవ్వకపోతే ఒక సాధారణ ఆడిటర్ గా మిగిలిపోయి ఉండేవారు అని ఆయన అన్నారు. మొత్తానికి చూస్తే కేతిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఇపుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## తెలంగాణకు గుండు సున్నా

సంధించారు. "దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ కేంద్రంలోని మోడీ సర్కారు రాజకీయ అవసరాలు తీర్చుకుంటోంది" అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. "2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు?" అని నిప్పులు చెరిగారు. ఇక, తాజా బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంపైనా హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని ప్రశ్నించారు. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాలకు కేటాయించారు తప్ప.. పూర్తి స్థాయి దేశం కోసం కాదన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? అని నిలదీశారు. తెలంగాణ నుంచి 5.1 శాతం జీడీపీ కేంద్రానికి వస్తోందని.. ఇప్పుడు బడ్జెట్‌లో కనీసం దానిలో సగం కూడా నిధులు కేటాయించ లేదన్నారు. తెలంగాణ సమాజం మరోసారి కేంద్రం చేతిలో ఘోరంగా మోసపోయిందని వ్యాఖ్యానించారు. "ఏపీ విభజన చట్టం ప్రకారం గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ ఫిబ్రవరి/2/2025


www.viswamvoice.com

## కేంద్ర బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యమైనది

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మరోసారి తనదైన మార్కు చూపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి బ్యాలెన్స్ గ్రాంట్ గా రూ.12,157 వేలకోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలు దేశప్రజలందరకీ అందాలన్నదే లక్ష్యంగా భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా మార్చే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన 2025-2026 బడ్జెట్లో వృద్ధిని వేగవంతం చేయడం, సమగ్ర అభివృద్ధి,ప్రైవేటు రంగ పెట్టుబడులు, కుటుంబ మనోబావాలను పెంచడం, భారత్‌లో పెరుగుతున్న మద్యతరగతి వ్యయశక్తిని పెంపొందించడం, దేశంలో వెనుకబడిన జిల్లాల్లో ధన్ ధాన్య యోజనతో వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతులకు తీపికబురు చెప్పిందని,కిసాన్ క్రెడిట్ కార్డులు రూ.3 లక్షలనుండి 5 లక్షలవరకు పెంపు, పదికీలక రంగాలపై త్వరిత,సమ్మిళిత అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ఉందని మంత్రి సుభాష్ వివరించారు. ఇన్ కంటాక్సుపై భారీఊరట కలిగిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని,120 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు,8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారం దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు,వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు, దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు,జలజీవన్ మిషన్ కింద రూ.15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించే దిశగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు,బొమ్మల తయారీలో దేశాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేలా ప్రత్యేక కార్యక్రమం తదితర అంశాలుపై ప్రోత్సహం ఇవ్వడం శుభ పరిణామమని మంత్రి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్**

గత ఏడాది ఆగస్టు 23న కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో ముఖ్య మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ లో ముఖ్య మంత్రివర్యులు ఇచ్చిన హామీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులను ఆదేశిం చారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ము ఖ్యమంత్రివర్యులు హామీల పరిష్కార సరళి పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ సుమారు 30 హామీలను ఇవ్వడం జరిగిందని తెలిపారు పల్లాలమ్మ దేవాలయం పార్కు ప్రాంగణ అభి వృద్ధి, గృహ నిర్మా ణం, అంతర్గత రోడ్లు సిసి రోడ్లు, డబ్ల్యూ బి ఎం రోడ్లు, గ్రావెల్ రోడ్లు, చెరువుల అభివృద్ధి, గోశాల నిర్మాణం, అభివృద్ధి పనులకు సంబంధించి గ్రామ సభలు తీర్మానాలు, బరియల్ గ్రౌండ్ అవెన్యూ ప్లాంటేషన్ ఫీల్డ్ చానల్స్ అభివృద్ధి పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం డ్రైనేజీలు నవీనికరణ, పర్యావరణ, పశువుల కొనుగోలుకు రుణాలు కల్పన వంటి ప్రక్రియలను సంబంధిత శాఖలు వారి వారి రాష్ట్ర స్థాయి అధికారులకు సమగ్రమైన ప్రతిపాదనలు ఎప్పటిక ప్పుడు పంపుతూ నిధు లు తోపాటు సాంకేతిక మరియు పరిపాలన అనుమతులు కోరుతూ వారం వారం చేపట్టిన అభివృద్ధి పనుల పురో గతిని అప్డేట్ చేస్తూ సీఎంవో కార్యాలయానికి నివేదిక పంపాలని ఆదేశించారు తాసిల్దార్లు గృహ నిర్మాణ దరఖా స్తులపై విచారించి లబ్ధిదారుల అర్హతలను నిర్ధారిస్తూ వారికి అను వైన నివేశన స్థలాలు కై భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు గృహ నిర్మాణం మంజూరుకు ఎప్పటికప్పుడు చర్యలు వివిధ పథకాల వర్తింపు ద్వారా చేపట్టా లన్నారు పంచాయతీ రాజ్, జిల్లా నీటి యజమా న్య సంస్థ అధికారులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో మెటీరియల్ కాంపోనెం టుతో గ్రావెల్, సిసి రోడ్లు, చేపట్టిన రోడ్ల నిర్మాణ స్థితిగతులను ఎప్పటి కప్పుడు అప్డేట్ చేయా లని ఆదేశించారు. అవస రమైన అభివృద్ధి పనుల కు నిధులు ఆయా శాఖా ధిపతుల ద్వారా సమీకరించుకోవాలని ఆదేశించారు. వివిధ పనులకు సంబంధించి గ్రామ సభలను నిర్వహించి గ్రామసభల తీర్మానాలను తీసుకొని వాటి ప్రకారం పనులను చేపట్టాలన్నా రు పశువుల గోశాలలకు నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులు ముందుకు రావడంలేదని పశు సంవ ర్ధక శాఖ అధికారులు సూచించగా ఈ విషయం స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరైన గోశాలలస్థానే శాసన సభ్యులు సూచిం చిన వేరే లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి అవ కాశం కల్పించాలన్నారు. గోశాలలు కట్టుకోవడానికి నిరాకరించిన లబ్ధిదారు లతో తమకు గోశాలలు అవసరం లేదన్న విషయా న్ని ధ్రువీకరిస్తూ లబ్ధిదా రుల సంతకాలతో లిఖిత పూర్వకంగా నివేదికలు సేకరించాలన్నారు. పల్లా లమ్మ దేవాలయం వద్ద పార్కు గ్రీనరీ అభివృద్ధికి చర్యలు వేగవంతం చే యాలన్నారు. పశువుల రుణాల కల్పనకు చర్య లు వేగిరపరచాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్ మధుసూదన్, పంచా యతీరాజ్ సూపరింటెం డెంట్ ఇంజనీర్ పి రామ కృష్ణారెడ్డి, జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి నరసింహారావు, జిల్లా అర్థ గణాంక అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 ప్రజారంజకమైన బడ్జెట్



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైన బడ్జెటని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు, చార్టెడ్ అకౌంటెంట్, వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ చిలుకూరి రామ్ కుమార్, భారతీయ జనతా పార్టీ మాజీ మీడియా ప్యానలిస్ట్ దువ్వూరి సుబ్రహ్మణ్యం సంయుక్తంగా అభివర్ణించారు. రూ. 12,000,00ల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు అంశం మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు ఎంతో ఊరటను ఇచ్చేదని, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాలకు, ఉత్పత్తి, ఉపాధి కల్పనకు, విద్యా వైద్య రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు వృద్ధి రేటును మరింత పెంచగలవని వారన్నారు. ఎగుమతులు, ఉత్పత్తులు సుమారు 40 శాతం స్మాల్ అండ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ నుంచే వస్తున్నాయని, వాటికి అధిక ప్రాధాన్యత, రాయితీలు ఇవ్వడం వల్ల వృద్ధి రేటు మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామీణ చిన్న పట్టణాల్లో పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంతో గ్రామీణ యువత ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లే అవసరం ఉండదని రామ్ కుమార్, సుబ్రహ్మణ్యం సంయుక్తంగా శనివారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో వారి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కోట్లాదిమంది ఆకాంక్షలను నెరవేర్చే బడ్జెట్

**కేంద్ర వార్షిక బడ్జెట్‌పై ఎంపీ పురందేశ్వరి స్పందన**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన కేంద్ర వార్షిక బడ్జెట్ కోట్లాది మంది భారతీయ పౌరుల ఆకాంక్షలను నెరవేరుస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షు రాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈరోజు పార్లమెంట్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆమె స్పందించారు. ఆర్థికవృద్ధిని, దేశ అభివృద్ధిని ప్రోత్సహించే బడ్జెట్ అని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా భారతదేశ వృద్ధిలో కీలకంగా వ్యవహరించే మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే విధంగా బడ్జెట్ ఉందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం, ఎంఎస్ ఎం ఈ లు, మహిళలు,యువత ఇలా అన్ని రంగాలను దృష్టి పెట్టుకుని, అన్నింటా వృద్ధిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేసారు.

## బడ్జెట్లో ఆంధ్రకి మొండి చెయ్యి

**ఆంధ్రప్రదేశ్ రాజధానికి నిధులు కానీ, ప్రత్యేక హోదా ఊసే లేదు**

**ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయింపు నిరాశే**

**ఈ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర : సిపిఐ నేత తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ త్వరలో జరిగే బీహార్ రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని సిపిఐ నేత తాటిపాక మధు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే దేశంలో వివిధ రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక పట్టణాలకు వలసలు వెళుతున్నారని కనీసం ఉపాధి హామీ చట్టానికి నిధులు సరిగ్గా కేటాయించలేదన్నారు.ఈ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరుగుతుందని మధు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు మొండి చెయ్యి చూపించారని రాజధానికి నిధులు కానీ ప్రత్యేక హోదా ఊసే లేదు. వస్తు సేవల పన్ను పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించలేదు దీంతో సామాన్యుడికి పెను భారంగా మారుతుంది..మరొకసారి ఈ బడ్జెట్లో కార్పొరేట్ పారిశ్రామికత లకు ఫుల్ మీల్స్ పెట్టారు.

## వైసీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడిగా ముత్యాల పోసి కుమార్



**ధవళేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో నాకు మరొక పర్యాయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రాజానగరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ జక్కంపూడి రాజా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనపర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం సిటీ అధ్యక్షులు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిడదవోలు నియోజకవర్గం కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ మంత్రి తానేటి వనిత విరి అందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసికుమార్ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## శ్రీభక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘానికి కుర్చీలు బహుకరణ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాయవరం మండలంలో శ్రీ భక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మోహనకృష్ణా ఫ్యాన్సీ వెలగల ఫణికృష్ణారెడ్డి 10 కుర్చీలు,1 బల్ల బహుకరించారు. అలాగే శ్రీ దుర్గా శివప్రసాద్ క్లాత్ షాపు 10 కుర్చీలు బహుకరించారు. శ్రీ భక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల కేలండర్ ను గ్రామ సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండవల్లి రాంబాబు. ఆవిష్కరించారు.తాడి రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంఘ ప్రెసిడెంట్ - కత్తి తాతారావు,వైస్ ప్రెసిడెండ్ గండి చంద్రరావు,సెక్రటరీ కన్నూరి శ్రీను,జాయింట్ సెక్రటరీ లంక చందు,కోశాధికారి తాడి రాముర్డెడ్డి,మెంబర్స్ బేతర దుర్గ ప్రసాద్,పిల్లి జానకి,కాకరపర్తి శ్రీను,షేక్ సిలార్ ,చింత శ్రీను లంక రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఆద్వర్యంలో ప్రేరణ కార్యక్రమం

**నిరుద్యోగ యువతకు ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగ అవకాశాలు**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన చింతూరు సీఐ తెల్లం దుర్గా ప్రసాద్**



**చింతూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీస్ శాఖ వారి ఆద్వర్యంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా ఇన్నొవ్ సోర్సు కంపనీ వారి సహకారంతో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చింతూరు సీఐ దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రేరణ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు 18 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల కలిగిన యువత అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్ కంపనీ కి సంబంధించిన సంస్థలలో వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని వెల్లడించారు.దీనికి విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ తదితర అర్హతల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా పాస్ ఫోటోలు 3,ఆధార్ కార్డు జతచేసి వివరాలను మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.వీరికి ఈనెల 3వ తేదిన చింతూరు పోలీస్ స్టేషన్ నందు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పిర్యాదు చేసిన రెవెన్యూ, పౌరసరఫరాలు, సర్వే ఉద్యోగులు

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ రెవెన్యూ కేర్ పేరిట శనివారం నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ, పౌరసరఫరాలు, సర్వే ఉద్యోగులు తమ తమ సమస్యలను జిల్లా జా యింట్ కలెక్టర్ టి నిషాంతి కి అందజేశారు ఈ సందర్భంగా పలువు రు వీఆర్వో ఉద్యోగులు 166 ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం గ్రేడ్ 2 ను గ్రేడ్ వన్ గా మార్చాలని, తాసిల్దార్లు జీతాలు ఇవ్వడంలో జాప్యాలు చేస్తున్నారని, వీఆర్ఏ లకు విఆర్వోలుగా పదో న్నతి కల్పించాలని, మండల తాసిల్దార్లను డ్రాయింగ్ డిస్బర్మెంట్ అధికారులుగా నియమించాలని, గ్రామ సర్వేయర్లు విధి నిర్వహణలో పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సమస్యలకు పూ ర్తి స్థాయిలో తగు పరిష్కా ర మార్గాలు చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా ధికారి కె కాశీ విశ్వేశ్వర రావు సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఉప తాసిల్దార్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ:** విజయనగరంలో జరిగిన రంజీ ట్రోఫీలో రాజస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో అద్భుతమైన విజయం సొంతం చేసుకున్న ఆంధ్ర క్రికెట్ జట్టు ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ అభినందిం చారు. ఈ మేరకు ఏసీఏ అధ్యక్షుడు ఎంపికేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర క్రికెట్ జట్టు సాధించిన ఈ అద్భుత విజయం ఎంతో సంతోషం కలిగించింద న్నారు. ఈ ఏడాది ఆరంభాన్ని గెలుపుతో ప్రారంభించటం చాలా ఆనందంగా వుందన్నారు జట్టులోని ప్రతి ఒక్కరూ అద్భుతమైన తమ ప్రతిభ చూపించటంతో పాటు కృషి, నిబద్ధత ఈ విజయానికి కీలక కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ జట్టుకు హృదయ పూర్వక అభినందనలు చెప్పారు. అలాగే ఈ మ్యాచ్‌లో విశేష ప్రతిభ కనబరిచి రెండు ఇన్నింగ్స్ లో కలిపి పది వికెట్స్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన త్రిపురాణ విజయ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆంధ్ర క్రికెట్ జట్టు తమ సత్తా చాటుతూ విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఏసీఏ అధ్యక్షుడు ఎంపికేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.



ఆదివారం 2/ ఫిబ్రవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



## ఇది కదా జన సైనికుడు అంటే
# ఆశయం కంటే ఆచరణ గొప్పది

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జనసేన నాయకుల పని తనం విషయానికొస్తే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయం ప్రతి గ్రామం బాగుండాలని కొన్ని వేల కోట్లతో సిసి రోడ్లు వేస్తున్నారు కానీ కాంట్రాక్టర్లు రోడ్డు వేసిన తర్వాత వాటర్ తడుపునేది లేదు అది గ్రహించి అయినవిల్లి మండలం నల్లచెరువు గ్రామంలో సిసి రోడ్లును బకెట్‌తో నీళ్ళు తీసుకుని వెళ్లి తడుపుతున్న కోనసీమ జనసేన నాయకులు వర్రే శేషు.



## కేంద్ర బడ్జెట్లో పోలవరానికి నిధులు కేటాయించడం పట్ల హర్షం

**- పెద్ద ఎత్తులో నీటి నిల్వకు ఆమోదం తెలపడం హర్షణీయం**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం సవరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం, బడ్జెట్లో పోలవరానికి రూ. 12,157.53 కోట్లు కేటాయించడం, 41.15 మీటర్ల ఎత్తులో నీటి నిల్వకు ఆమోదం తెలపడం హర్షణీయం నిర్మాణ వ్యయం 30,436.95 కోట్లకు కేంద్రం ఆమోదం తెలపడం కూడా ప్రజా విజయం ఆంధ్రుల జీవనాడి పోలవరం నిర్మాణం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణం అని తెలుగుదేశం నాయకులు హర్షణ వ్యక్తం చేశారు.

## ప్రభుత్వపరంగా ఎస్ఐ మూర్తి
# కుటుంబాన్ని ఆదుకుంటాం

**కార్మిక శాఖ మంత్రి సుభాష్**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** కె. గంగవరం. నిరుపేద కుటుంబం నుంచి పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగిన ఎస్సై ఏజీఎస్ మూర్తి అకాల మరణం చాలా బాధాకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్సై మూర్తి ఆకస్మిక మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మరణ వార్త తెలిసిన వెంటనే తణుకు చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించి, ఎస్ఐ మూర్తి కుటుంబానికి కూటమి ప్రభుత్వం, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని కె.గంగవరం కు చెందిన ఆదుర్తి గంగ సత్యనారాయణ మూర్తి చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించారని, ఆయన మరణ వార్త వినగానే మనసు కలసివేసిందని అన్నారు. ఎస్ఐ మూర్తి కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పోలవరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని
# 12 వేల కోట్లు కేటాయించింది

**- అందరకీ ఆమోగ్యదాయకమైన బడ్జెట్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి తనదైన మార్కు చూపిస్తూ వరుసగా 8 వసారి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును బడ్జెట్ ప్రతిని తీసుకొని కలిశారు. రాష్ట్రపతి తనతొలి ప్రసంగంలో పోలవరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని 12 వేలకోట్లు కేటాయించిందని, అభివృద్ధి ఫలాలు దేశప్రజలందరకీ అందాలన్నదే తమలక్ష్యమని భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ తన ట్యాబ్‌లో చూసి 2025-2026 బడ్జెట్ ప్రవేశపెడుతూ దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఐ క్యూ 5అంశాలతో ప్రవేశపెట్టారు. వృద్ధిని వేగవంతం చేయడం, సమగ్ర అభివృద్ధి, ప్రైవేటు రంగ పెట్టుబడులు, కుటుంబ మనోబావాలను పెంచడం, భారత్‌లో పెరుగుతున్న మద్యతరగతి వ్యయశక్తిని పెంపొందించడం దేశంలో వెనుకబడిన జిల్లాలో ధన్ ధాన్య యోజనతో వ్యవసాయానికి పెద్దపీట రైతులకు తీపికబురు కిసాన్ క్రెడిట్ కార్డులు3 లక్షలనుండి 5 లక్షలవరకు పెంపు, మహిళలకు శుభవార్త, పదికీలక రంగాలపై త్వరిత, సమ్మిళిత అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ఉంది, ఇన్ కం టాక్సుపై భారీఊరట 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించింది 120 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారం దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటురూ. 30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు జల్‌జీవన్ మిషన్ కింద 15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించాం రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు బొమ్మల తయారీలో దేశాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇండియా శాసించే స్థాయికి ఎదుకుతుందని పాలూరి తెలిపారు.

## కొత్తపేట డిఎస్‌పిగా
# మురళీమోహన్ బాధ్యతల స్వీకరణ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట డిఎస్‌పిగా సుంకర మురళీమోహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. కొత్తపేట సబ్‌డివిజన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ డిఎస్‌పిగా పని చేసిన గోవిందరావు విశాఖ పట్నం బదిలీపై వెళ్లారు. డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన మురళీ మోహన్ 1999- 2005 సమయంలో కొత్తపేట ఎస్ఐగా పనిచేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తపాలా జీవిత బీమా వారోత్సవం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామచంద్రపురం పోస్టల్ ఇన్స్పెక్టర్ పి.కామేశ్వరరావు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** తపాలా శాఖలో జీవిత బీమాను ప్రారంభించి 141 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండపేట తపాలా కార్యాలయంలో శనివారం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోస్ట్ మాస్టర్ కొండపల్లి సూర్య నారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రామచంద్రపురం పోస్టల్ ఇన్స్పెక్టర్ పి.కామేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ ను అందించే తపాలా జీవిత బీమాను అందరూ ప్రోత్సహించాలని అన్నారు. మండపేట పోస్ట్ ఆఫీస్ను అన్ని విభాగాల్లోనూ విశిష్ట ప్రతిభ కనపరుస్తూ ముందుకు తీసుకుని వెళుతున్న కేవీ నారాయణరావు, కొండపల్లి సూర్యనారాయణల ను ఆయన ప్రశంసించారు. అనంతరం ఈరోజు కోటి రూపాయలు బీమా, మరియు 214562 రూపాయల నూతన ప్రీమియంను సేకరించిన సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ పి కామేశ్వరరావు కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ టి.పుల్లేశ్వరరావు తపాలా ఉద్యోగులు ఎండిఎం షరీఫ్, సిహెచ్ శ్రీనివాస్, జి వెంకట్రావు, ఎం అనూష, ఎస్ దుర్గాదేవి, ఏ అనూష, కె ఈశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి
# దేవస్థానానికి పోటెత్తిన భక్తులు

**హుండీ లెక్కింపు**





**కొత్తపేటవీ ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం 50/- రూ టిక్కెట్లు 12588 విశిష్ట దర్శనం 200/రూ టిక్కెట్లు 5707 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 562 సుప్రభాతం దర్శనం టికెట్లు 50 తులాభారం టిక్కెట్లు 5 కళ్యాణ కట్ట టిక్కెట్లు 492 లడ్డు ప్రసాదం విక్రయిం 34575 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,10, 289/- లుశాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 58,366/- లుగోశాల విరాళం ద్వారా 5,504/-లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 2,275/-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 6,29,400/-లు శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 11,41,400/- లు శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 6,27,192/- లు శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 250/- శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 19,680/- శ్రీ స్వామి వారి సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 20,000/-శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 5,18,625/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,29, 472/- మొత్తం రుసుము రూ: 33,62,453/- వచ్చినవని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# కేంద్రబడ్జెట్‌పై ఎమ్మెల్యే వేగుళ్ళ హర్షం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ప్రజానుకూల బడ్జెట్‌ను కేంద్రమంత్రి ప్రవేశపెట్టారన్నారు. ఈ బడ్జెట్‌లో మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించటానికి అన్నిరకాలుగా అందివచ్చే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఈ సంధర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ఎమ్మెల్యే వేగుళ్ళ అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా పఠాన్ ఇబ్రహీం ఖాన్ జన్మదిన వేడుకలు

**- పేదలకు వస్త్రాలు నిత్యవసర వస్తువులు పంపిణీ**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నంది నాటకోత్సవం అవార్డు గ్రహీత, అభ్యుదయ కళానికేతన్ వ్యవస్థాపకులు దివంగత పఠాన్ ఇబ్రహీం ఖాన్ 71 వ జన్మదిన వేడుకలు అమలాపురం పట్టణం స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద శనివారం ఆయన కుమారుడు పఠాన్ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కల్వకులను తాతాజీ మాట్లాడుతూ కళానికేతన్ స్థాపించి ఎంతోమంది కి తెలుగు సాహిత్య, నాటక రంగం ద్వారా కళాకారులను తీర్చిదిద్దిన ఘనత పఠాన్ ఇబ్రహీం ఖాన్ కే దక్కుతుందని ప్రధానంగా బుర్రకథ ఆలపించడంలో ఖాన్ దిట్ట అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది ముషిణి రామకృష్ణారావు, జనసేన పార్టీ నాయకులు ఏడిద శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటెద్దు బాబి మాట్లాడుతూ ఇబ్రహీం ఖాన్ కళా రంగంలో 35 సంవత్సరాలు సేవలందించడమే కాకుండా అనేకమంది శిష్యులను తయారు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఇబ్రహీం ఖాన్ కుమారులు పఠాన్ లతీఫ్ ఖాన్, పఠాన్ సమీర్ ఖాన్ లు మాట్లాడుతూ తమ తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేకును నాయకులు, కళాకారులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడియార స్తంభం సెంటర్లో సుమారు 30 మంది పేదలకు దుస్తులు, బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, కడలి సత్యనారాయణ, కాశిన ఫణీంద్ర, నేదునూరి ప్రశాంత్, గణేష్, కరీం బాబా, బాబ్జి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో హాస్యబ్రహ్మ
# బహ్మానందం పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణ మూర్తి అధ్యక్షతన హాస్యబ్రహ్మ బ్రహ్మానందం పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి గ్రామంలో అతిసామాన్య కుటుంబంలో జన్మించారని తెలుగు లెక్చరర్‌గా మిమిక్రీ ఆర్టిస్ట్‌గా జీవనోపాధి చేస్తూ, అహనా పెళ్ళంట చిత్రం ద్వారా అరగుండు బ్రహ్మానందంగా చిత్ర రంగం ప్రవేశం చేశారని, హాస్యపరితమైన చిత్రాలను నవ్వులచే నవ్విస్తూ ప్రజాధరణ పొందిన వ్యక్తిని, నాటి స్వర్గీయ అల్లు రామలింగయ్య, రేలంగి, రాజబాబు, వంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని హాస్య భరతమైన హాస్యానందిస్తున్న వ్యక్తి, "హాస్యబ్రహ్మ 'పద్మశ్రీ" రాష్ట్ర నంది అవార్డులు, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వంటి అవార్డులను పొందారని, నేటి హాస్యనటులు ఈయనను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి భీమ శంకరం, డి.ఎస్, ఎన్.కుమార్, కొనుకు వెంకటేశ్వరరావు, పితాని బేబీరావు, పాటి వెంకటరమణ, జల్లి స్వామి అయ్యప్ప, పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్

**- హర్షం వ్యక్తం చేసిన టీడీపీ అధ్యక్షులు సత్తిబాబు రాజు**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జనరంజకమైన బడ్జెట్ తొ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని గెలుచుకుందని అల్లవరం టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని ఎన్నో ప్రజాప్రయోజనకరమైన అంశాలను మేళవిస్తూ తయారుచేసిన కేంద్ర బడ్జెట్ ఉద్యోగ వ్యాపార సామాన్య ప్రజలకు మేలు చేకూరె లా ఉంది అని అన్నారు. ఉద్యోగులకు ఆదాయ పన్ను మినహాయింపు వేతన జీవులకు అత్యంత ఊరటనిచ్చే అంశం అన్నారు. వైద్యరంగంలో 70 వేలకు పైగా మెడికల్ సీట్లను పెంచుతూ అదేవిధంగా మెడికల్ కాలేజ్ లను కూడా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంచలనాత్మకమైనదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ హైస్కూల్ ల అభివృద్ధి లక్ష్యంగా కూడా బడ్జెట్లో నిధులు కేటాయింపు పై హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వానికి సత్తిబాబు రాజు కృతజ్ఞతలు తెలిపారు.



## మర్యాదపూర్వకంగా డిఎస్పిని కలిసిన టిడిపి నాయకులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట డిఎస్పీగా సుంకర మురళీమోహన్ బాధ్యతలు స్వీకరించడంతో కొత్తపేట టిడిపి నాయకులు ధర్నాల రామకృష్ణ బండారు వీరబాబు గుబ్బల మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. 1996 - 2001 సంవత్సరం మధ్య కొత్తపేట ఎస్.ఐ గా పనిచేసిన సుంకర మురళీ మోహన్ కొత్తపేట నాయకులుకి సుపరిచితులు కావడంతో ఆనాటి పలు విషయాలు పంచుకున్నారు కొత్తపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారిగా ఎక్కువ కాలం పనిచేసిన వారిలో సుంకర మురళీమోహన్ మొదటి వరుసలో ఉన్నారు.



## సముద్రంలో పడి మత్స్యకార యువకుడు మృతి

**యు.కొత్తపల్లి (కాకినాడ), విశ్వం వాయిస్ న్యూస్ :** వేటకు వెళ్లిన మత్స్యకార యువకుడు ప్రమాదవశాత్తు సముద్రంలో పడి మృతి చెందిన సంఘటన ఉప్పాడలో చోటుచేసుకుంది. శనివారం స్థానికులు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న సూరాడపేటకు చెందిన సూరాడ అప్పారావు (19) శుక్రవారం సముద్రంపై వేటకు వెళ్లి వల విసిరే సమయంలో వల తాడు అప్పారావు కాళ్లకు తగులుకోవడంతో సముద్రంలో పడి గల్లంతయ్యాడు. తోటి మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టగా, వలకు యువకుడి మృతదేహం దొరికినట్లు స్థానికులు బంధువులు తెలిపారు. మత్స్యకార యువకుడు మృతి చెందడంతో సూరాడ పేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.





# 100 శాతం ప్రభుత్వ రాయితీపై గడ్డి సాగు..!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 5 ఎకరాల లోపు భూమి కలిగి ఉండి గడ్డి విత్తనాలను వేసి సాగుచేయాలనుకునే రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు గ్రాసం పెంపకం పథకాన్ని అమలు చేస్తున్నది. ఆసక్తి గల రైతులకు ఒక్కొక్కరికి రూ. 30,000 చొప్పున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి నిధులను సమకూరుస్తోంది. ఇది పూర్తి రాయితీ పథకం. ఎస్సీ, ఎస్టీ, చిన్న కారు రైతులు ఈ పథకానికి అర్హులు. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఇప్పుడు పల్లెల్లో ఒక సర్వే జరుపుతోంది. మండలాల వారీగా ఒక్కో మండలానికి 35 నుంచి 45 ఎకరాల వరకు పశుగ్రాసం సాగు కోసం రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటారు. గడ్డి పెంపకంపై ఆసక్తి, అర్హత ఉన్న రైతులు తమకు దగ్గర్లోని పశు వైద్యులు, రైతు సేవా కేంద్రాలకు వెళ్లి అధికారులను సంప్రదించాలి. అక్కడ తాము పశు గ్రాసం పథకానికి దరఖాస్తు చేసుకుంటామని చెప్పాలి. అప్పుడు వారు దరఖాస్తు ఫారం ఇస్తారు. అందులో పేరు, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ వంటి సింపుల్ వివరాలు అడుగుతారు. వాటిని నింపి, పొలానికి సంబంధించిన 1బీకార్డు, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను జతచేయాలి. వాటిని అధికారికి ఇవ్వాలి. వారు వాటిని పరిశీలిస్తారు. గ్రామ సభల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఇలాంటి రైతులకు ప్రభుత్వం పశుగ్రాసం సాగుకి అవసరమైన అన్ని రకాల సదుపాయాలూ ప్రభు కల్పిస్తుంది. విత్తనాలు, ఎరువులూ అన్నీ ఉచితంగా అందిస్తుంది. ఈ సాగు చెయ్యాలంటే రైతులకు 10 సెంట్ల నుంచి 50 సెంట్ల వరకు ఉచితంగా ఛాన్స్ ఇస్తున్నారు. దీన్ని బహువార్షిక పశు గ్రాసం సాగు అని పిలుస్తున్నారు. 10 సెంట్లలో పశుగ్రాసం సాగు చేసేందుకు ఖర్చు రూ. 6,599 అవుతుంది. ఇందులో రైతు కూలీ ఖర్చులకు రూ. 3,000, విత్తనం ధర, ఇతర ఖర్చులకు ప్రభుత్వం రూ. 3,599 ఇస్తుంది. 20 సెంట్లలో సాగు చేస్తేరైతు కూలీ ఖర్చు రూ.6,000, విత్తనం ధర, ఇతర ఖర్చులకు రూ. 7,197 ఇస్తుంది. మొత్తం రూ. 13,197 అవుతుంది. 30 సెంట్లలో సాగు చేస్తే, రైతు కూలీ ఖర్చు రూ. 9,000, విత్తనం ధర, ఇతర ఖర్చులకు రూ.10,795 ఇస్తోంది. మొత్తం రూ. 19,795 అవుతుంది. 40 సెంట్లలో సాగు చేస్తే, రైతు కూలీ ఖర్చు రూ.12,000, విత్తనం ధర, ఇతర ఖర్చులకు రూ. 14,394 ఇస్తుంది. మొత్తం రూ. 26,394 అవుతుంది. 50 సెంట్లలో సాగు చేస్తే, రైతు కూలీ ఖర్చు రూ. 15,000, విత్తనం ధర, ఇతర ఖర్చులకు రూ. .17,992 ఇస్తుంది. మొత్తం రూ.32,992 అవుతుంది. ఉపాధి హామీ పథకం అధికారులు, పశువైద్యులు ధ్రువీకరించాకే రైతులకు నగదును చెల్లిస్తుంది. పశుగ్రాసానికి నేపియర్ రకం గడ్డి మంచిది. ఇది అన్ని రకాల నేలల్లో బాగా పెరుగుతుంది. 50 సెంట్లలో సాగు చేస్తే సంవత్సరానికి 100 దే టన్నుల దాకా దిగుబడి వస్తుంది. 25 సెంట్లలో సాగుచేస్తే, సంవత్సరానికి 50 టన్నుల దాకా దిగుబడి వస్తుంది. ఒకసారి సాగు ప్రారంభిస్తే, కొన్ని సంవత్సరాలపాటూ సాగు చెయ్యవచ్చు. నీటి సదుపాయం మాత్రం ఎక్కువగా అవసరం. ఈ సాగు ఎలా చెయ్యాలో, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి వివరాలు చెబుతారు. ఐతే ఈ పథకానికి సంబంధించిన అమలు ప్రకటనను ప్రభుత్వం ఇటీవలె వెలువరించిందనీ, ఐతే శనివారం నాటికి ఏ ఒక్కరూ కూడా దరఖాస్తు చేయలేదని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం, రౌతులపూడ మండలాల పశువైద్య సహాయ సహాయ సంచాలకులు పీతల మనోజ్ కుమార్ తెలిపారు.

# టూరిజం హబ్‌గా ఏపి: మంత్రి కందుల



**సామర్లకోట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర సినిమా ట్రోఫీ, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. శనివారం ఆయన భీమేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గుర్తింపు పొందిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లతో చర్చించి రూపొందిస్తున్నట్టు చెప్పారు. స్థానిక భీమేశ్వర ఆలయం అతి ప్రాచీనమైనదని, అయితే పర్యాటకులకు వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్థానికంగా సౌకర్యాలను మెరుగుపరిచితే పరిసర ప్రాంతాల సందర్శన కోసం రెండు మూడు రోజులు స్థానికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా భీమేశ్వరాలయ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నం బీచ్ మాత్రమే రూప్ లాక్ బీచ్‌గా గుర్తింపు పొందిందని, మిగిలిన కాకినాడ వంటి ఇతర బీచ్‌లు కాలుష్య కోరల్లో నిండుకుని ఉన్నందున వాటిని శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2014-19మధ్యలో నాటి టిడిపి ప్రభుత్వం ఋషికొండ వద్ద చక్కని రిసార్ట్స్ నిర్మించిందని, అయితే గత వైసిపి ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని కేరళలో ఉండే అందాల మాదిరిగా మార్పు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. సినిమా ట్రోఫీకి ప్రోత్సాహం అవసరం ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రం మాదిరిగా సినీ రంగానికి ప్రోత్సాహం అవసరమని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లు సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు అవసరమైన వినోదం లభిస్తుందన్నారు. ఈ ఆలోచన కూడా రాష్ట్ర ముఖ్యమంత్రితో ఇప్పటికే చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చలనచిత్ర రంగం అభివృద్ధికి చలనచిత్ర మండలికి లేఖ రాసినట్టు ఆయన వివరించారు. రానున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, రాజా సూరిబాబు రాజు, నిమ్మకాయల రంగనాగ్, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్‌ను కూడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త చోడిశెట్టి పద్మారావు కుటుంబం నూతనంగా నిర్మించిన సూర్య ఫంక్షన్ హాలును మంత్రి ప్రారంభించారు.

### లక్ష్మీ నరసింహస్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో

## గజమాల యాత్రకు పటిష్ట భద్రత

**- ఆర్.డి.ఒ. కె.మాధవి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణోత్సవాలకు గజమాల యాత్ర యానం నుండి అంతర్వేది వరకు నిర్వహించడం జరుగుతుందని ఆర్డిఓ కే మాధవి తెలిపారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు గజమాల యాత్ర ఏర్పాట్లపై పోలీసు అధికారులతో కమిటీ సభ్యులతో చర్చించారు పటిష్టమైన ఏర్పాట్ల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా ప్రశాంతంగా గజమాల యాత్రను నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో రాజోలు అమలాపురం ముమ్మిడివరం సిఐలు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఫీజు పోరు బాట

**పోస్టర్ విడుదల చేసిన సూర్యప్రకాష్**

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వైయస్ ఆర్ సి పి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రామచంద్రపురం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 5వ తేదీన జరగనున్న ఫీజు పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా రామచంద్రాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు, ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# నెల్లిపూడిలో నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడిలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, నెల్లిపూడి జనసేన అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి నేత వరుపుల తమ్మయ్యబాబు ప్రోత్సాహంతో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు బుజ్జి వెల్లడించారు. స్థానిక కృష్ణాలయం ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకూ నిర్వహించే ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్య బృందం, నేత్ర వైద్య నిపుణులు అన్ని వయస్సుల వారికి అన్ని రకాల కంటి సమస్యలకూ ఉచిత వైద్య పరీక్షలను చేసి మందులను ఉచితంగా అందిస్తారని బుజ్జి వెల్లడించారు. మెరుగైన వైద్య సేవలను, కంటి శస్త్ర చికిత్సలను విశాఖపట్నం లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో నిర్వహిస్తారని బుజ్జి పేర్కొన్నారు. నెల్లిపూడి, తిరుపతి అగ్రహారంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తమ కంటి సమస్యలకు ఈ వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు చేయించుకొని, మెరుగైన వైద్య సహాయాన్ని అందించే ఈ అరుదైన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తలపంటి బుజ్జి ఈ ప్రకటనలో ప్రజలను కోరారు.

### ఖాతాదారులకు మరింత చేరువలో

# స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ సేవలు




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో విఎంఆర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా దారుల సేవా కేంద్రం సి యస్ పి రమాప్రభ ఆధ్వర్యంలో రైతులు, ఎస్బిఐ ఖాతాదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యల్ హెచ్ ఓ మేనేజర్ లు సురేష్, ఎలీషా రాయుడు,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఖాతాదారులతో పలు అంశాలపై చర్చించారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కస్టమర్లకు సేవలు మరింత సులభతరం చేసే విధంగా అడుగులు వేస్తోందని తెలిపారు 44 రకాల సేవలను ఆన్లైన్ ద్వారా ప్రతి వినియోగదారుడు ఉపయోగించుకునే విధంగా ఉందని తెలిపారు రైతుల రుణాలు తో పాటు అన్ని రకాల లోన్లు తదితర లావాదేవీ అంశాలు తెలుసుకొనుటకు 1800 1234 అనే నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఖాతాదారులతో తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు మైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, తోట దుర్గారావు,తోట గంగాధర్, బీశెట్టి ప్రసాద్, బుద్ధ లోవబాబు, రాయి బాబ్జి, చిలకమర్తి సుబ్రహ్మణ్యం, పలువురు రైతులు యస్ బి ఐ ఖాతాదారులు పాల్గొన్నారు..

### పెన్షన్ తీసుకోవడానికి వెళ్తుండగా

## ఆర్టీసీ బస్సు క్రింద పడి వృద్ధురాలు మృతి





**కపిలేశ్వరపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో ఒకటోవ తారీఖున శనివారం ఉదయం ఎన్టీఆర్ పెన్షన్ తీసుకోవడానికి స్వస్థలం అయినటువంటి ఎండగండి గ్రామానికి వెళ్ళటానికి వాడపల్లి భద్రం అనే వృద్ధురాలు అంగర నుండి ఎండగండి వెళ్లడానికి అంగర గాంధీ సెంటర్లో బస్సు ఎక్కుతుండగా కాలు జరిపడి బస్సు క్రింద పడిపోవడంతో బస్సు వెనకాల చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందిందని అక్కడున్న స్థానికులు చెప్పారు. అక్కడున్న స్థానికులు పోలీసులకు మరియు రామచంద్రపురం బస్సు డిపో మేనేజర్‌కు సమాచారం ఇవ్వడంతో రామచంద్రపురం డిపో మేనేజర్ హుటాహుటిన అంగర పోలీసులతో కలిసి సంఘట స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై చూపిన చిన్నచూపును వ్యతిరేకిస్తూ సిపిఎం నగర కమిటీ నిరసన చేపట్టింది. కలెక్టరేట్ సమీపంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్.రాజ్‌కుమార్, నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 50 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లో సామాన్య మధ్యతరగతి ప్రజలకు దక్కేది ఎంతని ప్రశ్నించారు. విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు కేటాయింపులు ఏమాత్రం సరిపడే పరిస్థితి లేదన్నారు. రైతులు పండించే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశభక్తి గురించి ప్రగల్భాలు పలికే బిజెపి నాయకులు బీమా రంగంలో నూరు శాతం విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులు భర్తీ చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 200 రోజులు కల్పించి, రోజు వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, వేణు, మేడిశెట్టి వెంకటరమణ, రాణి, గంగాధర్, ప్రసాద్, సాగర్, సంజరు, జైరాం, రవి పాల్గొన్నారు.





## బాలసధనం బాలికలకు దుప్పట్లు,టవల్స్, బియ్యం వితరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక దానవాయిపేట బాల సధనం బాలికల వసతి గృహంలో బాలికలకు శుక్రవారం వ్యాపార వేత్త పొట్రు రాజేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ఆర్ధిక సహాయంతో దుప్పట్లు,టవల్స్, 25కేజీల బియ్యం, బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు, నిర్మల్ మాస్టారు,సదనం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా బళ్ళా శ్రీనివాసరావు బాలికలకు సహాయం అందిచిన రాజేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు.



## ఉషాజ్యోతికి ఎన్.ఎస్.యు.ఐ. నవతారకేష్ సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయస్థాయి బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్ చాంపియన్ షిప్‌లో రాణించిన ఎస్.కె.వి.టి. ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ విద్యార్థిని పి.డి.ఎస్.ఎన్. ఉషాజ్యోతికి ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టి నవతారకేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అభినందన సత్కారం జరిగింది.మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న ఉషాజ్యోతి సబ్ జూనియర్ విభాగంలో టాప్-8 లో నిలిచి రికార్డు సృష్టించింది.
సత్కార కార్యక్రమంలో నవతారకేష్ మాట్లాడుతూ 9 వ తరగతి చదువుతున్న ఉషాజ్యోతి చాంపియన్‌షిప్‌లో ఆడిన తొలిసారే టాప్-8లో నిలవడం గర్వకారణమని అభినందించారు.ఆమె భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించి చాంపియన్‌గా అవతరించాలని ఆకాంక్షించారు. సత్కార కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.ఎం.సుబ్రహ్మణ్యం, ఎన్.ఎస్.యు.ఐ.నాయకులు పోసు కుమార్,అహ్మద్,సూర్య, పెనుగొండ పవన్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యలో సంస్కరణలు ఎటువైపు..?

**- పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రభుత్వ రంగంలో మంచి పాఠశాల విద్యకు ప్రధానంగా కావలసిన ఉపాధ్యాయుల నియామకం పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఉపాధ్యాయ పోస్టులు తగ్గించుకోవడానికి పాఠశాల విద్యను విధ్వంసం చేసిన జీఓ 117 తీసుకువచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ జీఓ రూపాన్ని మాత్రమే మారుస్తుందా, సారాన్ని కూడా మారుస్తుందా అన్నది పాఠశాల విద్య ముంగిట ఉన్న పెద్ద సమస్య.ఈ జీఓ ఉపసంహారణ ప్రక్రియ పేరుతో ప్రభుత్వం జనవరి 9న విడుదల చేసిన మెమో ఇక్కడ చర్చనీయాంశం.గత ప్రభుత్వం జీఓ 117 ద్వారా ఐదు ప్రధాన సమస్యలను సృష్టించింది: 1) ప్రాథమిక పాఠశాలలను నిలువునా రెండు ముక్కలు చేసి 3, 4, 5 తరగతుల బాలబాలికలను ఉన్నత పాఠశాలలకు పంపింది. అత్యధిక సందర్భాల్లో ఉన్నత పాఠశాలలకు వెళ్ళిన విద్యార్థులు నిర్లక్ష్యానికి గురికాగా, 1, 2 రెండు తరగతులతో మిగిలిపోయిన ఫౌండేషన్ పాఠశాలలతో కలిపి సుమారు 15 వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా దిగజారి పోయాయి. 2) 1 నుంచి 8 వరకు ఉండే అత్యధిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎనిమిది నుంచి నాలుగు లేదా ఐదుకు తగ్గించారు. ఆ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 3) అత్యధిక ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు,పి.ఇ.టి పోస్టులు రద్దు చేశారు. 4) ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విభాగాల్లో తరగతి గదిలో విద్యార్థుల గరిష్ఠ సంఖ్యను వరుసగా 30, 35, 40/50 నుంచి వరుసగా 40, 52, 60గా మార్చారు. ఇంకా, వారానికి ఉపాధ్యాయులు గరిష్టంగా బోధించవలసిన పీరియడ్లను 32 నుంచి 42కు పెంచారు. దీనితో విజయవంతంగా నడుస్తున్న ఎక్కువ నమోదుగల పాఠశాలలు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను కోల్పోయి నష్టపోయాయి. 5) ప్రభుత్వ పాఠశాలల్లో సమాంతరంగా నడుస్తున్న మాతృభాషా మాధ్యమ విభాగాలను రద్దుచేశారు. జీఓ 117 రద్దు చేయమని,పాఠశాల పునర్వ్యవస్థీకరణ జీఓ 84ను, ప్రాథమిక విద్య అందుబాటు దూరపరిమితి పెంపు జీఓ 85ను రద్దుచేయమని సుమారు అన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు కూడా డిమాండు చేశాయి. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన మెమోలో విద్యార్థులు ప్రకాశవంతమైన భవిష్యత్‌తో గ్లోబల్ పౌరులు కావాలని లక్ష్య నిర్దేశం చేశారు. ప్రాథమిక విద్య పూర్తిచేసిన విద్యార్థులకు గత 20 ఏళ్లుగా చదవనూ రాయనూ రావడం లేదు. ఈ పరిస్థితుల్లో అంత గొప్ప లక్ష్య నిర్దేశం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక ఆ మెమోలో ఏముందో చూద్దాం. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు మారుస్తున్నారు. ఇది మంచి పరిణామం. అయితే ప్రాథమిక విద్య అందించే అత్యధిక పాఠశాలలు గతంలో జీఓ 117 పద్ధతిలోనే రెండవ తరగతి వరకు మాత్రమే విద్య అందించే ఫౌండేషన్ పాఠశాలలుగా కొనసాగుతాయి. కొన్ని పాఠశాలలు మాత్రమే జీఓ 117 ముందు స్థాయికి వస్తాయి. అందులో కూడా కొన్ని బేసిక్ పాఠశాలలుగా, కొన్ని ఆదర్శ పాఠశాలలుగా వ్యవస్థీకరిస్తారు. ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా తయారవుతాయో లేదో కాని, బేసిక్ పాఠశాలలు కునారిల్లి పోతాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ మెమో ప్రకారం 60 లోపున విద్యార్థుల నమోదు ఉన్న ఏడు తరగతులకు (ఎల్.కె.జి- యు.కె.జి- 1 నుంచి 5 తరగతులకు) కలిపి ఇద్దరు టీచర్లను ఇస్తారు. వీటిని బేసిక్ పాఠశాలలు అంటారు. ఇవి పెద్ద సంఖ్యలో ఉంటాయి. వీటి పరిస్థితి దారుణంగా ఉంటుందని వేరుగా చెప్పనవసరం లేదు. ఇక నమోదు 60 దాటిన ప్రాథమిక పాఠశాలలకు ఏడు తరగతులకు (ఎల్.కె.జి%-%యు.కె.జి 1 నుంచి 5 తరగతులకు) కలిపి ఐదుగురు ఉపాధ్యాయులను ఇస్తారు. వీటిని ఆదర్శ పాఠశాలలు అంటారు. ఇటు బేసిక్ పాఠశాలలకు గాని, అటు ఆదర్శ పాఠశాలలకు గాని పూర్వ ప్రాథమిక విద్యకు (ఎల్.కె.జి-పిపి1-యు.కె.జి-పిపి2లకు) ప్రత్యేకంగా ఉపాధ్యాయులను ఇవ్వరు. ఇక కొన్ని ఆదర్శ పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులను ఇవ్వడానికి పెద్ద సంఖ్యలో ప్రాథమిక పాఠశాలలను 2వ తరగతి వరకు బోధించే ఫౌండేషన్ పాఠశాలలుగా కుదించడం, ఎల్.కె.జి నుంచి 5వ తరగతి వరకు మొత్తం ఏడు తరగతులు ఉండే బేసిక్ పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సమంజసం?

## ఉభయ తెలుగు రాష్ట్రాలలో చిన్నారులకు కూచిపూడి నృత్యంలో పోటీలు

**సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణ ధ్యేయంగా ఇండియన్ కల్చర్ ఆర్ట్స్ ఫెస్టివల్ -6 నృత్య పోటీలు**
**ప్రేక్షకులను ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి నృత్యాలు**
**ఆనం కళాకేంద్రంలో లాస్య ప్రియ కూచిపూడి నృత్యం ఆధ్వర్యంలో**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకే లాస్య ప్రియ కూచిపూడి నృత్య నికేతన్ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో ఇండియన్ కల్చర్ ఆర్ట్స్ ఫెస్టివల్ -6 నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని నేషనల్ డాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ ప్రోగ్రాం ఆర్గనైజేషన్ డాక్టర్ మేడిది నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం రాజమ హేంద్రవరం శ్రీ ఆనం కళా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూచిపూడి నృత్య కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్ర`మానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీ చిన్న జీయర్ స్వామీజీ ఆస్థాన నాట్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనదేశంలో ఉన్న కళలు, సంస్కృతి భావితరాలకు అందించాలని సదుద్దేశంతో లాస్య ప్రియ కూచిపూడి నృత్య నికేతన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చిన్నారులకు కూచిపూడి నృత్యంలో ప్రతి ఏడాది పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1,2 తారీకులలో రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నృత్య పోటీలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జరుగుతాయని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు. మొదటి రోజు శనివారం సుమారు 300 మంది నృత్య కళాకారులు పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.ఆదివారం జరగబోయే పోటీలలో మరో 300 మంది పాల్గొంటారని తెలిపారు. పలువురు కుడిపూడి నృత్య కళాకారులను ఈ సంధర్భంగా నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు పంతం కొండలరావు, మార్ని వాసు,సప్ప యశోద కృష్ణ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో సోలో, డ్యూయెట్లు, సంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయని అన్నారు.

## కిడ్నీ వైద్యం ఖర్చులకు యువతికి 26,000 వేలు ఆర్ధిక సహాయం



**గోకవరం, విశ్వంవాయిస్ న్యూస్:**
కలియుగ దానకర్ణుడిగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నీరాజనాలు అందుకుంటున్నారు.అయ్యా కష్టాల్లో ఉన్నాం సాయం చేయండి అని ఆయన గుమ్మం తొక్కితే చాలు వారి కష్టాన్ని తన కష్టంగా భావించి, వారి బాధను తీర్చి ఆనందంగా తిరిగి ఇంటికి పంపిస్తున్నారు.జగ్గంపేట, రాజానగరం,రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు విద్యా, వైద్య, ఆర్థికపరంగా ఆయన చేస్తున్న దాన, ధర్మాలకు అవధులు లేవు. కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న ఓ యువతికి కంబాల శ్రీనివాసరావు 26,000 వేలు రూపాయలు సహాయం అందజేశారు. రాజమండ్రికి చెందిన బడుగు దీపిక అనే యువతి రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతుంది. రాజమండ్రి నుంచి గోకవరం వచ్చి కంబాల శ్రీనివాసరావు కళాభారతి డాన్స్ స్కూల్లో నాట్యం నేర్చుకుంటుంది. ఆమెకు కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ రాజమండ్రి గౌతమ్ యూరాలజీ కిడ్నీ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. ఆమె కుటుంబం ఆర్థికంగా వెనకబడి ఉంది. హాస్పటల్ ఫీజు చెల్లించుకోలేక ఏం చేయాలో తెలియని పరిస్థితిలో బంధువులు గోకవరం తంటికొండ రోడ్డులోని కంబాల శ్రీనివాసరావు కార్యాలయంకు శుక్రవారం రాత్రి వచ్చి అయనను సహాయం కోరగా తక్షణమే స్పందించిన కంబాల శ్రీనివాసరావు గౌతమ్ యూరాలజీ కిడ్నీ హాస్పటల్ ఎండి డాక్టర్ గౌతమ్ రెడ్డితో మాట్లాడి చికిత్స పొందుతున్న యువతి కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. మానవత్వంతో స్పందించిన ఆయన ఆస్పత్రి ఫీజును చాలా తగ్గించారు. ఆస్పత్రి ఫీజు 26,000 వేలు రూపాయలు మొత్తం కంబాల శ్రీనివాసరావు డిజిటల్ పేమెంట్ ద్వారా ఆసుపత్రికి చెల్లించి, తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు,మందపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం గల ఉపాధ్యాయులతో కుట్టుమిషన్ శిక్షణ

**- స్వర్ణాంధ్ర ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించబడుతు న్న కుట్టు, మగ్గం, కంప్యూటర్లలో శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బలరాంబాబు తెలిపారు.ఈ మేరకు ఫిబ్రవరి 9వ తారీకు నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటన ద్వారా కోరారు. కుట్టు, మగ్గములలో శిక్షణకు కనీసం చదువు ఏడవ తరగతి గా ఉండాలని, కంప్యూటర్ నేర్చుకోవాలనుకునే వారు ఇంటర్మీడియట్ చదువుకొని ఉండాలని తెలిపారు .45 రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో ఉచితంగా మెటీరియల్, మధ్యాహ్నం భోజనం,నైపుణ్యం గల ఉపాధ్యాయులతో శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణానంతరం సర్టిఫికెట్, జ్ఞాపిక బహుకరిస్తామన్నారు. శిక్షణాకాలంలో వివిధ సామాజిక అంశాల మీద, మహిళల స్ఫూర్తివంతమైన జీవితాల పైన, నాయకత్వ లక్షణాల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఆసక్తి గలవారు 984984 7489 ఫోన్ ద్వారా లేదా, రాజమండ్రి లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర సేవా సంస్థ నందు స్వయంగా సంప్రదించాలని కోరారు.
చేరగోరేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని అప్లికేషన్ పూర్తి చేయాలని రాంబాబు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 20,000 మందికి వివిధ ట్రేడ్లో ఉచిత శిక్షణ అందించామని అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకు నీ స్వయం వృద్ధి సాధించాలని రాంబాబు కోరారు.

## దళిత ప్రజా సంఘాల ఆందోళన

**డీఎస్పీ చొరవతో సమస్య పరిష్కారం**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం మండలం తోకాడ గ్రామంలో మేకల లక్ష్మీపతిరావు ఇంటి ముందు అర్ధరాత్రి కరెంటు తొలగించి ఇంటి గుమ్మాలకు అడ్డుగా బల్లలు వేశారు. లక్ష్మీపతిని మానసికంగా వేధిస్తున్నారు. దీనిపై శనివారం స్థానిక ఎండిఓ కార్యాలయం ముందు దళిత ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టాయి.ఈ సమస్య పరిష్కారం కోసం డి.ఎస్.పి రంగంలోకి వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విడి విడిగా రెండు వర్గాలతో చర్చించి ఎండిఓ, ఎమ్మార్వో మండల పంచాయితి శాఖా అధికారి,తోకాడ గ్రామ సెక్రటరీ మరియు ఇతర అందికారుల సమక్షంలో చర్చలు జరిపారు.చర్చల అనంతరం బల్లలు తొలగించడానికి అధికారులు అంగీకరించారు. దాంతో ఆందోళన కారులు ఆందోళన విరమించారు.ఈ సంధర్భంగా ఆందో ళనకు నాయకత్వం వహించిన ప్రజా సంఘాల నాయకులు, బీఎస్పీ జిల్లా నాయకులు ఇసుకపట్ల రాంబాబు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి నక్కా వెంకటరత్నం, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జె.సత్తిబాబు. మాలల ఐక్యవేదిక కన్వీనర్ ముప్పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్రకులాల ఇళ్ల మద్యన వున్న లక్ష్మీపతిని ఇల్లు నుండి ఖాళీ చేయించాలని దురుద్దేశంతో తోటి మాదిగ సోదరులను అగ్రకుల రాజకీయ పెత్తందారులు లక్ష్మీపతి కుటుంబం పైకి ఉసిగొల్పుతున్నా రని, గొల్పుతున్నారని, ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేసారు. లక్ష్మీపతి సమస్య చాలా న్యాయమైనదైనది అని తన ఇంటి ముందు బల్లలు వేయించడం సరియైనది కాదని వారు అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. తోటి మాదిగ సోదరులు సమన్వయంతో వుండాలని నాయకులు సూచించారు. అక్ష్మీపతికి రక్షణ కల్పించాలని అదే క్రమంలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి వారు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. బల్లలు తొలగింపు నిర్ణయంతో సమస్య పరిష్కారం అవుతుందని వారు అభిప్రాయ పడ్డారు.ఈ అందోళన కార్యక్రమం ఉదయాం 11గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నాయకులు కొంకి రమేష్, మాలల ఐక్య వేదిక సభ్యులు ప్రత్తి నాగేశ్వరరావు, ఏగి దేవానందం, కొల్లాటి చినవెంకన్న, అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ నాయకులు మరుకుర్తి వీరలక్ష్మీ,బలిశెట్టి సత్యవతి, తోటకూర బేబి,ఎన్. సూర్యారావు,పనిపె నాని, మేకల వీర్రాజు,ఏగి రాంపండు,మేకల రాజేష్,కారి వెంకట రమణ, కవల ప్రశాంత్, రాయుడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పేరుతో మరోసారి నిరుద్యోగుల ఓట్లు కొల్లగొట్టేందుకు కూటమి యత్నం

**- వైసిపి జిల్లా దివ్యాంగ విభాగం అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్**



**అత్తిలి, విశ్వంవాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ విడుదల కావడంతో నిరుద్యోగుల ఓట్లు కొల్లగొట్టేందుకు దొంగ హామీలతో మరోసారి మోసం చేయడానికి కూటమి ప్రభుత్వం తెరులేపుతుందని, ఆ మోసంలో భాగంగానే మండలి ఎన్నికలు అయిపోయిన వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బూటకపు ప్రకటనలు చేస్తున్నారు అని సుజన్ కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం మాటలను ఇక ప్రజలెవరూ విశ్వసించరని, ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా భంగపాటు తప్పదని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించి తప్పు చేశామని పశ్చాత్తాప పడుతున్నారని, నమ్మి ఓట్లు వేసిన ప్రజల్ని నిస్సిగ్గుగా మోసం చేసి ఇంకా కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు కొల్లగొట్టారని, 2014లో సైతం ఇదే బూటకపు హామీతో నిరుద్యోగుల ఓట్లు కొల్లగొట్టి మోసం చేశారని గుర్తుచేశారు.మోసం చేసి ఓట్లు కొల్లగొట్టడం కూటమి నేతలకు పరిపాటిగా మారిపోయింది అని, ఈసారి ప్రజలు సరైన రీతిలో గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికల ముందు పక్కా ప్రణాళికలుతో హామీలు ఇస్తున్నామని లోకేష్ చెప్పారని, ఇప్పుడు హామీలను అమలు చేయడానికి అనేక సాకులు చెబుతు న్నారని, కనీస అవసరాలైన విద్య, వైద్యం వంటిని కూడా పేద ప్రజలకు దూరం చేసి సామాన్య ప్రజల ప్రాణాలు, జీవితాలతో చెలగాటాలు ఆడుతోందని ఆరోపించారు. కేవలం దోచుకోవడమే ఎజెండాగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుంది అని ఆరోపించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు, సోషల్ మీడియా కన్వీనర్ యాళ్ళ హానోక్, వైసిపి నాయకులు కొమ్మర రామారావు, యార్లగడ్డ సాగర్,ఇల్లూరి సంపదరావు, ఒమ్మి దుర్గారావు, రాంబాలపు పరమేశ్, యాళ్ళ సాధు సుందర సింగ్,బుంగా పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం

**ప్రమాదాలకు గురికాకుండా జాగ్రతలు తీసుకోవాలి సిఐ సత్య కిషోర్**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ నియమాలు పాటించి, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకొండ సర్కిల్ సీఐ సత్య కిషోర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాక్సిడెంట్ జరిగితే వ్యక్తిపై కాకుండా కుటుంబంపై ప్రభావం చూపుతుందన్నారు. శనివారం నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా హెల్మెట్ ఉపయోగంపై ఆటో డ్రైవర్లకు,ప్రయాణికులకు అవగాహన నిర్వహించారు. మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్‌లు,కారులు ఉంటున్నాయని తెలిపారు.
రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమేనని అన్నారు. వాహనాన్ని వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా నిబంధనలు పాటిస్తూ నడపకపోవడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ ఫోన్ డ్రైవింగ్‌తో యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు.
ఇతర దేశాల్లో ప్రమాదాలు తక్కువగా జరుగుతాయని అందుకు గల కారణం అక్కడ డ్రైవింగ్ చేసేవారు నిబంధనలను కచ్చితంగా పాటిస్తారని అన్నారు. ఎక్కవ శాతం బైక్ ప్రమాదాల మరణాల్లో తలకు దెబ్బ తగలడంతోనే మరణిస్తున్నారని,హెల్మెట్ వాడితే ఈ మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు.
డ్రైవర్ అంటే ఒక్క ప్రాణమే కాదని,మరి కొందరి ప్రాణాలు వారి చేతుల్లో ఉంటాయని ఆటో డ్రైవర్లు,బస్సు డ్రైవర్లు బాధ్యతతో వాహనం నడపాలని తెలిపారు. పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై రామ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ శ్రీను,పోలీస్ సిబ్బంది,పలువురు ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.నెల రో జులుగా రోడ్డు రవాణా, పోలీస్ శాఖల ఆధ్వ ర్యంలో జనవరి 1 నుంచి నిర్వహించిన జాతీ య రోడ్డు భద్రతా మాసోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు రోజున ప్రభుత్వ బాలు ర పాఠశాల మైదానం నుంచి ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాల వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా మాట్లాడారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ.. ప్రమాదాల బారిన పడి కుటుంబ సభ్యులను కష్టాలపాలు చేయవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్టు వేసు కోవడం తప్పనిసరిగా పాటించాలన్నారు.



# పింఛన్లు పంపిణీ విషయంలో నిర్లక్ష్యం అలసత్వం తగదు ఎంపీడీవో యాదగిరిశ్వరరావు



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజువొమ్మంగి మండలంలో 80% పెన్షన్లను పంపిణీ జరిగిందని ఎంపీడీవో యాదగిరిరావు మీడియాకు తెలిపారు. మండలంలో శరభవరం కేంద్ర గ్రామాల్లో పింఛన్ పంపిణీ ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎన్టీఆర్ పింఛన్ డిస్ట్రిబ్యూషన్స్ వెరిఫికేషన్ లో భాగంగా కొన్ని గ్రామాల సచివాలయంలో తనిఖీ చేయడం జరిగిందని ఎంపీడీవో మీడియాకు తెలిపారు. లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి సిబ్బంది పెన్షన్లు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి విద్యార్థులకు పరీక్షలు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజువొమ్మంగి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం నాడు జరిగిన నేషనల్ కేడేట్స్ కార్ప్స్ ఆర్మీ వింగ్ లో బాగంగా 2023-24 బ్యాచ్ కి ప్రాక్టికల్ కు మొత్తం 47 మంది లో జెడ 24, జె డబ్ల్యూ 23 లో డ్రిల్ పరీక్షకు జె డి 21 మంది, జె డబ్ల్యూ 23 మంది హాజరవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వి గోపాల కృష్ణ అన్నారు. ఈ సామర్థ్య పరీక్ష లెఫ్టినెంట్ ఎం అనిల్ కుమార్, జేశ్వీర్ సింగ్ , గంగాధర్, ఎ న్ ఒ సి హెచ్ శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగింది. హెచ్ఎం తెలిపారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును అర్హులందరూ వినియోగించుకోండి

## నోరి దత్తాత్రేయ స్వతంత్ర అభ్యర్థి



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజువొమ్మంగి మండల కేంద్రం నుండి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నోరి దత్తాత్రేయ(ఎం కాం,ఎల్ ఎల్ బి)స్వతంత్ర అభ్యర్థిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జాబితా ఎలక్షన్ కమిషన్ విడుదలచేసిందని ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, ఫిబ్రవరి 27న పోలింగ్. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలో పట్టభద్రులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఓటు నమోదు చేసుకు న్నందుకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా ఈ ఎలక్షన్ నందు పాల్గొనే అభ్యర్థులందరూ స్వతంత్ర అభ్యర్థులని తెలియజేశారు. మీ ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో వినియోగించుకొని నాకు ఓటువేసి నన్ను గెలిపించ ప్రార్థన అని అన్నారు. నన్ను గెలిపిస్తే నిరుద్యోగ సమస్య ప్రభుత్వ,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కార దిశగా ప్రతినిత్యం ప్రతిక్షణం అందుబాటులో ఉండి కృషిచేస్తానని మనవిచేసుకున్నారు. కావున మేధవులైనటువంటి గ్రాడ్యుయేట్ మిత్రులందరూ నన్ను గెలిపించ ప్రార్థన "సత్యమేవ జయతే" అని నినాదం చేశారు.

# ప్రభుత్వ విద్యారంగాన్నీ పరిరక్షించాలి : యు. టీ. ఎఫ్



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా,కూనవరం మండల కేంద్రంలోని జి. పి. ఎస్. టేకులబోరు పాఠశాలలో యు. టి. ఎఫ్. కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఐ. టి. డి. ఏ. సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ యు. వెంకట నారాయణ మాట్లాడుతూ పాఠశాల విద్య లో సంస్కరణలు పేరుతో తీసుకొని వచ్చిన జీవోలు వలన ప్రాథమిక పాఠశాల భవిష్యత్తు ప్రశ్నార్థంగా ఉందని, విద్యాపరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యా రంగాన్నీ కాపాడాలని, ప్రభుత్వ విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలు భవిష్యత్తు లో బతికీ ఉండాలి అంటే ప్రతి పాఠశాల లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఉపాధ్యాయ నియామకం జరగాలని, ఉపాధ్యాయ పోస్టులు తగ్గించుకోవడానికి పాఠశాల విద్యను విధ్వంసం చేసిన జీవో నెంబర్ 117 పై అనేక అనుమానాలు ఉన్నాయి అని,జీవో 117 ద్వారా ప్రాథమిక పాఠశాలను నిలువునా రెండు ముక్కలు చేసి 3,4,5 తరగతుల బాల బాలికలను ఉన్నత పాఠశాలలకు పంపించుట వలన సుమారు 15 వేల ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలుగా దిగజారి పోయాయనీ, 1నుంచి 8 వరకు ఉండే అత్యధిక ప్రాథమికోన్నత పాఠశాలలల్లో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించడం వలన ప్రాథమికోన్నత పాఠశాలలు దాదాపు కనుమరుగయ్యే ఆవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశం యు. టి. ఎఫ్. మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు ఎ. నాగేశ్వరావు, పి. కన్నారావు, మండల కోశాధికారి యం. రాంబాబు, ధనలక్ష్మి, మహేతి, శాంతి, గౌతమీ, కుమారి, లక్ష్మి, రామలక్ష్మి, కుమారి, ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా పోలీసు శాఖ చర్యలు



**రంపచోడవరం విశ్వం వాయిస్ న్యూస్:** గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రేరణ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున ఈ రోజు జాబ్ మేలా ను నిర్వహించటం జరిగిందని రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ అన్నారు . ఈ రోజు రంపచోడవరం పోలీసు స్టేషన్ ఆవరణలో బారీ జాబ్ మేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రేరణ జాబ్ మేళా ను ఇన్నో వ్ సోర్సు అనే ప్రైవేట్ కంపెనీ వారు సహకారం తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని నిరుద్యోగ యువత అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికి రంపచోడరం సబ్ డివిజన్ లోని ఏడు మండలాల్లో నుంచి సుమారు 387 మంది హాజరయ్యారు వీళ్ళలో 300 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగింది. సెలెక్టెడ్ లిస్టు రెండు రోజుల్లో విడుదల చేయటం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రంపచోడవరం సీఐ రవి కుమార్ , ఎస్ ఐ వెంకట్రావు . తదితరులు పాల్గొన్నారు.

## 9 వ రోజుకు చేరుకున్న ఏకలవ్య పాఠశాల

# భూ దాత ల నిరాహార దీక్ష



**దుంబ్రిగూడ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని ఏకలవ్య పాఠశాల భవనాలు నిర్మించేందుకు భూములు ఇచ్చిన గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని చేపడుతున్న నిరాహార దీక్ష శుక్రవారంతో 9వ రోజుకు చేరుకుంది. ఈ దీక్ష శిబిరం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుకుని బాధిత కుటుంబాలకు మద్దతు ప్రకటించారు. అనంతరం వారందరూ మొకాలపై కూర్చొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచి పెంట చిన్న స్వామి మాట్లాడుతూ భూ దాత కుటుంబాల పట్ల ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. రోజు ఇదే మార్గంలో కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీల గిరిజన నాయకులు, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, ఇతర ఉన్నతాధికారులు రాకపోకలు సాగిస్తున్నరే తప్ప భూ దాతల సమస్యల పట్ల పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గిరిజనులు అంటే అంత చులకన అని ప్రభుత్వానికి, అధికారులకు ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె పరశురాం, ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిల్లో జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి దుక్కు వైసిపి నాయకులు, పీసా కమిటీ అధ్యక్షులు భూ దాతలు కుటుంబాలు గొల్లూరి రాజు గొల్లూరి భగవాన్, గొల్లూరి డుంబు తదితరులు పాల్గొన్నారు.

## రఘుదేవపురం-టులో

# ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం టు లో ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. వైరల్ ఫీవర్ వల్ల జ్వరం,రొంప,దగ్గు,జాయింట్ నొప్పులు వస్తున్నాయి గనుక ఈ చలికాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యాధికారి తెలియజేశారు.

వైద్య శిబిరానికి వచ్చినవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎస్ రాజు, ఎం ఎల్ హెచ్ పి స్పందన, ఏఎన్ఎం రమణ, ఆశాలు సావిత్రి, లలిత, షర్మిల, రవళి పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల పిల్లల సంక్షేమం కోసం

# ముప్పిడి రాజు కృషి అభినందనీయం

## ముప్పిడి రాజుకు జిల్లా కలెక్టర్ చే విశిష్ట సేవా పురస్కారం

## ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజు ను సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ముప్పిడిరాజు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారిగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి చేతుల మీదుగా రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డు అందుకోవడం ఆనందదాయకమ ని ఈ ప్రతిష్టత్మక అవార్డు మీ బాధ్యతలను మరింత పెంచుటయే గాక రాష్ట్రస్థాయి అవార్డును కూడా పొందాలని ఎస్సీ ఎస్టీ నాయకులు కోరారు. ఈరోజు ఉదయం దేవిచౌక్ లో గల రత్నం ఆర్గనైజేషన్ కార్యాలయంలో రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ధార ఏసురత్నం ఆద్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోరుకొండ చిరంజీవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడం రెండు దశాబ్దాలకుపైగా నేను సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేస్తున్న సేవలకు గుర్తింపుగా భావిస్తున్నాను, ఈ ఉద్యోగాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి బడుగు, బలహీన వర్గాల పిల్లల సంక్షేమం కోసం



ప్రభుత్వం ఆదేశాలతో అంకిత భావంతో విధులు నిర్వహించడం వలన ఈ అవార్డుకు ఎంపిక చేసిన కలెక్టర్ గారికి, మా జిల్లా అధికారులకు, ఉద్యోగ సంఘ నాయకులకు నా సహచర ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ నాయకులు సహ ఉద్యోగులు డివిజన్ అధికారులు దుస్సాలువ కప్పి పూల మాలలతో సత్కరించినారు.

ఈ కార్యక్రమంలో సిద్ధగిరి, ఉసురుమర్తి రామారావు, అద్దాల కుమార్ బాబు,పాము బాబురావు, ఎ ఎస్ డబ్ల్యూ ఒ పివిడి ప్రసాద్,మేరీ మాత, సూప రిండెంట్ బాబి,వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీఎంబర్స్ మెంట్ రాక విద్యార్థుల ఇక్కట్లు

- చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక్కహామీ అమలు చేయలేదు
- చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ ప్లాప్ గా మిగిలింది
- విద్యావిధానాన్ని భ్రష్టు పట్టించిన జగన్ సర్కార్
- ఏ ముఖం పెట్టుకుని వైసిపి వాళ్ళు ఆందోళన చేస్తారు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా.విశ్వేశ్వర రెడ్డి విమర్శలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఫీజు రీ ఇంబర్స్ మెంట్ రాకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, సూపర్ సిక్స్ పేరుతొ చంద్రబాబు ఇచ్చిన హామీలు సూపర్ ప్లాప్ గా మిగిలాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా టి.కె విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడునెలల దాటినా ఇంతవరకు ఒక ఇన్ స్టాల్ మెంట్ కూడా వేయకపోవడం శోచనీయమన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన ఘనత జగన్ కి దక్కుతుందని విమర్శించారు. డా వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఫీజు రీ ఎంబెర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ వలన మంచి పేరు వచ్చిందన్నారు. అయితే జగన్ హయాంలో ఫీజు రీఎంబర్స్ మెంట్ విద్యార్థుల తల్లుల ఖాతాలతో వేయడం వలన తండ్రులు వాటిని లాక్కుని లిక్కర్ షాపులకు ఖర్చుపెట్టేసేవారని, తద్వారా మళ్ళీ జగన్ సర్కార్ కే డబ్బులు వెళ్లేవని విశ్వేశ్వర రెడ్డి ఎద్దేవచేసారు. ఇక పిజి విద్యార్థులకు ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ తీసేసిన ఘనత కూడా జగన్ దేనని, ఫలితంగా చాలామంది పిజి చదవకుండా మానేశారని విశ్వేశ్వర రెడ్డి అన్నారు. సైన్స్, ఫిజిక్స్, మాథ్స్ వంటి సబ్జక్టులలో పిజి చేయకపోవడం వలన అవి బోధించే వాళ్ళు కరువయ్యారని ఆయన విమర్శించారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని తల్లి దండ్రులల్తో కలెక్టరేట్ దగ్గర ధర్నా చేస్తామని వైసిపి వాళ్ళు చెబుతున్నారని అయన విమర్శించారు. ఇక సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఫీజు రీ ఇంబర్స్ మెంట్ అమలు చేయక పోవడం వలన విద్యార్థులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన అన్నారు.

అయితే నన్నయ యూనిర్సిటీ పరిధిలోని కాలేజీల అసోసియేషన్ తరపున ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచి అపాయింట్ మెంట్ కోరగా, పదేసి మంది చొప్పున ప్రతినిధులను మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారని విశ్వేశ్వరరెడ్డి చెప్పారు. అబ్దుల్లా షరీఫ్, పట్నాల శ్రీనివాస్, చింతాడ వెంకటేశ్వరరావు, కిషోర్ కుమార్ జైన్, బిల్డర్ బాబీ, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# బడ్జెట్ పై విద్యార్థులకు అవగాహన



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఆధికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎమ్మెస్ ఎన్ కాకినాడ క్యాంపస్ లోని ఆర్థిక శాస్త్ర విభాగం డా.విజయశ్రీ , శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బడ్జెట్ సెషన్ ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడింది. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 కేంద్ర బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 2025-26 బడ్జెట్లో కొత్త విధానాలు,నూతన ఆర్థిక మార్పులు,ప్రజలకు అందించనున్న ప్రయోజనాలను ప్రత్యక్షంగా వీక్షించి అవగాహన పొందారు. ముఖ్య అతిథిగా హాజరైన క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏం కమల కుమారి మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లోని ముఖ్యాంశాలు, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం, సామాన్య ప్రజలకు అందించే అవకాశాలపై స్పష్టమైన విశ్లేషణను విద్యార్థులు పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరు ఈ బడ్జెట్ సమావేశాలను తిలకించి పోటీపరీక్షలకు సిద్ధం కావాల్సిన మటీరియల్ ను తయారుచేసుకుంటూ ,చుట్టూ ఉన్న సమాజానికి అవసరమైన సమాచారాన్ని చైతన్యం చేయాలి అని ,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్థిక శాస్త్ర విభాగం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా.ఎస్తేరురాణి,డా అప్పారావు,డా.స్టీఫెన్, డా. నాని బాబు,డా. మధు

- కొత్త విధానాలు,నూతన ఆర్థిక మార్పులు,ప్రజలకు అందే ప్రయోజనాలు విశ్లేషణ
- ఆధికవి నన్నయ విశ్వ విద్యాలయం ఎమ్మెస్ఎన్ కాకినాడ క్యాంపస్
- బడ్జెట్ సమావేశాలను తిలకించి పోటీపరీక్షలకు సిద్ధం కావాలి
- పార్లమెంట్ నుంచి బడ్జెట్ సెషన్ ప్రత్యక్ష ప్రసారం

కుమార్, డా శ్రీరామ రాజు ,డా. శ్రీదేవి, రాధామాధవి, హేమలత ,డా. హరిబాబు,డా గోపి పాల్గొన్నారు. అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు, ఈ లిపార్లమెంట్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కేంద్ర బడ్జెట్ పై ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు, తాము ఎలాంటి రంగాలలో అవకాశాలను అన్వేషించవచ్చో అర్థం చేసుకునేందుకు, దేశ ఆర్థిక పరిపాలనా విధానాలను అవగతం చేసుకోవడానికి సహాయపడిందని నిర్వాహకులు తెలిపారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ ను త్వరలో విద్యార్థులకు డిబేట్ సెషన్ ద్వారా విశదీకరించనున్నారు అని తెలియచేసారు.





## అభిమానులను ఆకర్షిస్తున్న నేహా మాలిక్


భోజ్‌పురి నటి నేహా మాలిక్ తన ఫ్యాషన్ రూపానికి తరచుగా దృష్టిని ఆకర్షిస్తుంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఆకర్షణీయమైన రూపాలను స్థిరంగా పంచుకుంటుంది, ఇటీవల, నేహా తన ప్రొఫైల్‌లో చాలా యాక్టివ్‌గా ఉంది. ఆమె శైలిని ప్రదర్శించే వివిధ రీల్స్‌ను సృష్టించింది, మరింత మంది అభిమానులను ఆకర్షించింది. గాంధీ ఫేర్ ఆ గియా సినిమాలో నటించిన నేహాకు మంచి గుర్తింపు వచ్చింది. ఒక దశాబ్దం జైలు జీవితం తర్వాత తన గ్రామానికి తిరిగి వచ్చిన గాంధీ కథ ఈ చిత్రం చెబుతుంది. అతను తిరిగి వచ్చిన తర్వాత, అతను తన గ్రామం మొత్తా హింస, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కుల వివక్ష, పేదరికం మరియు ప్రబలమైన అవినీతితో కలవరపడుతుందని తెలుసుకుంటాడు. గాంధీ తన కమ్యూనిటీకి సహాయం చేసే బాధ్యతను తీసుకుంటాడు. కానీ అతను తన ప్రియమైన సోదరి బల్లితో సహా తన స్వంత కుటుంబాన్ని రక్షించే సవాలును త్వరలో ఎదుర్కొంటాడు. ఈ గ్రిప్పింగ్ కథనం పాత్రల పోరాటాలు మరియు స్థితిస్థాపకతను హైలైట్ చేస్తుంది. నేహా నటనను గుర్తుండిపోయేలా చేస్తుంది. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, నేహా సొగసైన దుస్తులను ధరించింది. అది ఆమె శైలిని సంపూర్ణంగా పూర్తి చేసింది. క్యాప్షన్, హలో ఫిబ్రవరి, నా వాలెంటైన్ అవ్వండి ఆమె స్టైలిష్ ప్రదర్శన మరియు ఫోటోల కళాత్మక నాణ్యతపై పలువురు వ్యాఖ్యానించడంతో పోస్ట్ గణనీయమైన దృష్టిని ఆకర్షించింది.



## తండేల్ రాజుతో పుష్ప రాజ్.. ప్లాన్ మారింది!

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తెరకెక్కిన తండేల్ సినిమా టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో మంచి అంచనాలు క్రియేట్ చేసుకుంటోంది. దర్శకుడు చందూ మొండేటి ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై భారీ హైప్‌ను పెంచాయి. ముఖ్యంగా దేవి శ్రీ ప్రసాద్ సంగీతం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక సినిమా ప్రీ రిలీజ్ వేడుక కూడా గ్రాండ్‌గా జరగబోతుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. ఈవెంట్‌ను మరింత ప్రత్యేకంగా చేసేందుకు మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న తండేల్ జాతర అట్టహాసంగా జరగాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ వేడుక ప్లాన్ మారింది. ముందుగా ప్లాన్ చేసిన ప్రకారం ఈ ఈవెంట్ ఈ రోజు జరగాల్సి ఉండగా, తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరి 2వ తేదీకి వాయిదా పడింది. దీనిపై చిత్రబృందం అధికారికంగా ప్రకటన చేసింది. తండేల్ జాతర మరింత గ్రాండ్‌గా, మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వేడుకలో అభిమానులకు మరిచిపోలేని అనుభూతిని అందించేందుకు చిత్ర యూనిట్ విశేష కసరత్తు చేస్తోంది. ఈవెంట్‌లో పుష్ప రాజ్ అల్లు అర్జున్ ప్రత్యేక అతిథిగా హాజరవుతుండటంతో బన్నీ ఫ్యాన్స్ కూడా ఈ వేడుకను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పుష్పరాజ్ .. తండేల్ రాజు అనే థీమ్‌తో ఈ వేడుకను హై లెవెల్‌లో నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే చెన్నై, ముంబైలో భారీ ప్రమోషన్స్ చేసిన తండేల్ టీమ్, హైదరాబాద్ లో జరగనున్న ఈవెంట్‌తో మాస్ ఫీవర్ క్రియేట్ చేయాలని భావిస్తోంది. అయితే ఈ ఈవెంట్ అభిమానులకు ఎంట్రీ అయితే లేదని తెలుస్తోంది. ఈ విషయంపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో మేకర్స్ భద్రతా చర్యలను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## నటవారసుల ఆరంగేట్రంపై ప్రకటన




అతిలోక సుందరి శ్రీదేవి రెండో కుమార్తె ఖుషి కపూర్, సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్.. ఘనమైన సినీఎంట్రీ కోసం ఆసక్తిగా వేచి చూస్తున్న సంగతి తెలిసిందే. ది ఆర్చీస్ వెబ్ సిరీస్ తర్వాత లవ్ యాపా అనే చిత్రంతో ఖుషి పెద్ద తెరకు ఆరంగేట్రం చేస్తోంది. అదే సమయంలో ఇబ్రహీం అలీఖాన్‌ని కరణ్ జోహార్ లాంచ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కరణ్ జోహార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'నదానియన్' చిత్రంలో ఖుషీ కపూర్ సరసన ఇబ్రహీం అలీ ఖాన్‌ని లాంచ్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ సినిమా టైటిల్‌తో పాటు తొలి పోస్టర్‌ను శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఇది నేరుగా నెట్ ఫ్లిక్స్ లో విడుదల కానుంది. 'రాకీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ' కోసం కరణ్ జోహార్ కు అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన దర్శకురాలు షానా గౌతమ్ తొలి పరిచయ చిత్రం కానుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఇబ్రహీం - ఖుషీ చాలా క్యాజువల్‌గా పచ్చని మైదానంలో కూర్చుని కెమెరాలోకి చూస్తూ కనిపించారు. కరణ్ జోహార్ తన నిర్మాణ సంస్థ ధర్మాటిక్ ఎంటర్‌టైన్మెంట్‌లో ఇబ్రహీంను పరిచయం చేస్తున్నానని ఇంతకుముందే ప్రకటించారు. ప్రస్తుతం పోస్టర్ విడుదలైంది. శుక్రవారం సాయంత్రం తన ఇన్‌స్టాగ్రామ్ లో ఒక మిస్టరీ మ్యాన్ (ఇప్పుడు ఇబ్రహీం అని వెల్లడైంది) రహస్య ఫోటోతో ఖుషీ టీజ్ చేసింది. అలాగే నెట్ ఫ్లిక్స్ నుండి వచ్చిన ఒక పత్రికా ప్రకటన 'నాదానియన్'ను ప్రేమకథా చిత్రమని తెలిపింది. దక్షిణ ఢిల్లీకి చెందిన ధైర్యవంతురాలైన మరియు ఉత్సాహవంతురాలైన అమ్మాయి పియా - నోయిడాకు చెందిన మధ్యతరగతి అబ్బాయి అర్జున్ మధ్య ప్రేమకథను తెరపై చూపిస్తున్నారు. పూర్తిగా రెండు భిన్నమైన ప్రపంచాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నప్పుడు వారి అల్లరి, తొలి ప్రేమ తీపి గందరగోళంలో ప్రయాణం ఎలా సాగిందన్నదే సినిమా. నాదానియన్‌లో మహిమా చౌదరి, సునీల్ శెట్టి, దియా మీర్జా, జుగల్ హన్స్‌రాజ్ తదితరులు నటిస్తున్నారు.

క్రీడా వాయిస్

## సంజూ శాంసన్ కొంపముంచుతున్న పుల్‌షాట్..




టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్ వైఫల్యం కొనసాగుతోంది. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో ఈ కేరళ బ్యాటర్ దారుణంగా విఫలమయ్యాడు. తొలి మ్యాచ్‌లో 26 పరుగులతో పర్వాలేదనిపించినా.. తర్వాతి మూడు మ్యాచ్‌ల్లో వరుసగా 5,3,1 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో శాంసన్ ఒకే తరహా షాట్ ఆడి వెనుదిరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. దూకుడైన ఆటతో బౌలర్లపై మెరుపు దాడి చేసే సంజూ శాంసన్‌ను ఇంగ్లండ్ బౌలర్లు షార్ట్ పిచ్ బాల్స్‌తో బోల్తా కొట్టిస్తున్నారు. తొలి మూడు టీ20ల్లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్న శాంసన్.. నాలుగో టీ20లో మాత్రం సకీబ్ మహమూద్ బౌలింగ్‌లో అదే పుల్ షాట్ ఆడబోయి వెనుదిరిగాడు. పుల్ షాట్ సంజూ శాంసన్‌కు బలహీనతగా మారింది. దాంతో సంజూకు ఇంగ్లండ్ బౌలర్లు ఊరించే బౌన్సర్లతో రెచ్చగొడుతున్నారు. అందుకు తగ్గ ఫీల్డ్ సెటప్ పెట్టి బోల్తా కొట్టిస్తున్నారు. రాయుడి సలహా బేఖాతర్.. వ్యూహాత్మకంగా ఇంగ్లండ్ బౌలర్లు షార్ట్ పిచ్ బాల్స్ వేస్తున్నారని తెలిసి కూడా సంజూ.. వారిపై ఎదురుదాడికి దిగాలనే ఆలోచనతో వికెట్ పారేసుకుంటున్నాడు. దాంతో సంజూకు షాట్ పిచ్ బాల్ బలహీనతగా మారిందనే చర్చ జోరందుకుంది. ఈ సమస్య నుంచి బయటపడేందుకు సంజూ నెట్స్‌లో తీవ్రంగా ప్రయత్నించినట్లు కూడా వార్తలు వచ్చాయి. ప్లాస్టిక్ బాల్‌తో ప్రాక్టీస్ చేశాడని, పుల్ షాట్ ఆడే క్రమంలో చేస్తున్న తప్పిదాలపై ఫోకస్ పెట్టినట్లు ప్రచారం జరిగింది. సంజూ జరిగి పుల్ షాట్ ఆడుతున్నాడని, దాంతో చేతులు ఓపెన్ అవ్వక బంతి కనెక్ట్ అవ్వడం లేదని తెలిపాడు. సంజూ జరిగి ఆడకుండా లైన్‌లో షాట్ ఆడాలని సూచించాడు.

## టీమిండియా గెలిచింది: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్



ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో టీమిండియా తొండాట ఆడి గెలిచిందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ విమర్శించాడు. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా హర్షిత్ రాణాను ఎలా ఆడిస్తారని ప్రశ్నించాడు. కంకషన్ రూల్స్‌కు విరుద్ధంగా హర్షిత్ రాణాను బరిలోకి దించారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సిరీస్ కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో సబ్‌స్టిట్యూట్‌గా హర్షిత్ రాణా బరిలోకి దిగాడు. అనూహ్య రీతిలో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా.. అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో 3 కీలక వికెట్లు తీసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే బ్యాటింగ్ ఆల్‌రౌండర్ స్థానంలో స్పెషలిస్ట్ పేసర్ అయిన హర్షిత్ రాణాను ఎలా ఆడిస్తారని మాజీ క్రికెటర్లు, ఇంగ్లండ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఐసీసీ రూల్ 1.2.7.3.4 ప్రకారం.. కంకషన్ గాయానికి గురైన ఆటగాడి స్థానంలో అతనికి సరిపోయే ప్లేయర్‌ను మాత్రమే బరిలోకి దించాలి. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అయిన శివమ్ దూబే స్థానంలో మరో బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌ను ఆడించాల్సి ఉంది. కానీ భారత్ హర్షిత్ రాణాను ఆడించడం వివాదాస్పదమైంది. ఈ మ్యాచ్‌కు కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్న కెవిన్ పీటర్సన్, హర్షా భోగ్లే కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 12 మంది ఆటగాళ్లతో బరిలోకి దిగి విజయం సాధించిందని కెవిన్ పీటర్సన్ విమర్శించాడు. 'సరైన కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌ను దించలేదనే అసహనంతోనే జోస్ బట్లర్ ఔటయ్యాడు. ఈ ప్రపంచంలో ఎవరినైనా అడగండి. శివమ్ దూబేకు హర్షిత్ రాణా సరైన కంకషన్ సబ్‌స్టిట్యూట్ ప్లేయరా? ఎవరూ కూడా అవునని చెబుతారాని నేను అనుకోవడం లేదు. అతను వికెట్లు తీస్తే ఈ నిర్ణయం తీవ్ర వివాదాస్పదమవుతోంది. సరైన రిప్లేస్‌మెంట్ కదా? అనేది వేరే నిర్ణయం. కానీ అతను విజయంలో కీలక పాత్ర పోషిస్తే మాత్రం చర్చనీయాంశంగా మారుతుంది.'అని పీటర్సన్ అభిప్రాయపడ్డాడు. పీటర్సన్ అన్నట్లుగానే హర్షిత్ రాణా భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం మరోసారి ఈ విషయాన్ని ప్రస్తావించిన పీటర్సన్.. ఇది అన్యాయమని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ సైతం ఈ నిర్ణయాన్ని తప్పుబట్టాడు. ఇది ఏ మాత్రం సరైన సబ్‌స్టిట్యూట్ కాదని అసహనం వ్యక్తం చేశారు. 'శివమ్ దూబే వేగంగా బంతులు వేసినా.. హర్షిత్ రాణా బ్యాటింగ్ మెరుగుపరుచుకున్నా ఇదంతా ఆటలో భాగం. అయితే ఈ మ్యాచ్‌లో మేం గెలవాల్సింది. ఈ నిర్ణయాన్ని మేం ఏ మాత్రం అంగీకరించడం లేదు.'అని బట్లర్ చెప్పుకొచ్చాడు.

## ఢిల్లీ ఘన విజయం.. నిరాశలో ఫ్యాన్స్ !



ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో ఢిల్లీ విజయంతో ముగించింది. రైల్వేస్ జట్టుతో శనివారం ముగిసిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో గెలుపొందింది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఢిల్లీ తరఫున బరిలోకి దిగడంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ రూల్ తీసుకురావడంతో 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించడంతో కోహ్లీని చూసేందుకు ప్రేక్షకులు ఎగబడ్డారు. అంతర్జాతీయ మ్యాచ్ తరహాలోనే మైదానం మొత్తం నిండిపోయింది. ఎందుకంటే విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌ను చూడలేక పోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 15 బంతుల్లో 6 పరుగులే చేసి కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హిమాన్షు సంగ్వాన్ స్టన్నింగ్ ఇన్ స్వింగర్‌తో కోహ్లీని ఔట్ చేశాడు. కనీసం రెండో ఇన్నింగ్స్‌లోనైనా అతని బ్యాటింగ్ చూడాలని ఫ్యాన్స్ భావించారు. కానీ ఢిల్లీ బౌలర్లు ఆ అవకాశమే ఇవ్వలేదు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com